# ప్రజా తపన

prajathapana.com

News that matters




మనసు ఎంత నిర్మలంగా ఉంటే దాని నియంత్రించడం అంత సులభం.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 17 శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# భారత్ భళా..



## ఐఎంఎఫ్ కితాబు

**న్యూఢిల్లీ**

ప్రపంచానికి భారత్ వెలుగు చుక్క అనేందుకు మరో ఉదాహరణ! ఈ రెండేళ్లలో ప్రపంచ అభివృద్ధిలో భారత్ 15 శాతం వరకు కంట్రిబ్యూట్ చేయబోతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అన్నారు. ఎమర్జింగ్ మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల వాటా 80 శాతం ఉండబోతోందని వెల్లడించారు.పటిష్ఠమైన ఆర్థిక ప్రదర్శనతో భారత్ వెలుగు చుక్కగా మారిందని క్రిస్టాలినా జార్జీవా అన్నారు. గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మారిందన్నారు. అన్ని దేశాలను ఏకతాటిపైకి తీసుకొచ్చేలా తయారైందన్నారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితితో తల్లడిల్లుతున్న వేళ పటిష్ఠమైన భారత ప్రదర్శన చుక్కాని. ఈ వారం బెంగళూరులో 20 మంది ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్ల బృందం సమావేశం అయ్యేందుకు ఇది చక్కని వేదిక' అని ఆమె


(మిగతా 2లో)


# బీబీసీకి అండగా బ్రిటన్ ప్రభుత్వం

**లండన్ :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ రూపొందించిన 'డాక్యుమెంటరీ ప్రకంపనలు భారత్‌లో కొనసాగుతుండగా బ్రిటన్ పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరిగింది. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు బీబీసీకి అండగా ఉంటామని బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది. మోదీపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ తదనంతర పరిణామాలపై బ్రిటన్ హౌస్ ఆఫ్ కామన్స్ కూలంకషంగా చర్చించింది. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు బీబీసీకి ఆర్థికంగా కూడా మద్దతుగా ఉంటామని ఫారెన్, కామన్‌వెల్త్ అండ్ డవలప్‌మెంట్ ఆఫీస్ బ్రిటన్ పార్లమెంటరీ అండర్ సెక్రటరీ మినిస్టర్ డేవిడ్ రొట్లీ ప్రకటించడం ప్రకంపనలు రేపుతోంది. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి చెందిన ఢిల్లీ, ముంబై కార్యాలయాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. బీబీసీ ఆదాయ వివరాల్లో పారదర్శకత లేదని సీబీడీటీ అధికారులు తేల్చారు. బీబీసీ అవకతవకలకు పాల్పడిందని, పన్ను ఎగవేతకు పాల్పడిందని సీబీడీటీ అధికారులు స్పష్టం చేశారు. బీబీసీకి చెందిన ఢిల్లీ, ముంబై కార్యాలయాల నుంచి కీలక పత్రాలను, ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీబీడీటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బ్రిటన్ పార్లమెంట్‌లో బీబీసీ డాక్యుమెంటరీని నిషేధించడం, సర్వే పేరిట బీబీసీ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించడంపై బ్రిటన్



హౌస్ ఆఫ్ కామన్స్ ఆందోళన వ్యక్తం చేసింది.

### మోదీని ఆపతరమా?

నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసిన 2002లో గుజరాత్‌లో జరిగిన హింసాకాండపై డాక్యుమెంటరీని బీబీసీ రూపొందించింది. ఈ డాక్యుమెంటరీని భారత దేశంలో అధికారికంగా ప్రసారం చేయలేదు. గుజరాత్ అల్లర్లు, మోదీ పాత్రపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీని ప్రసారం చేయవద్దని జనవరి 21న కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్, 2021 ప్రకారం ఈ అత్యవసర ఆదేశాలను జారీ చేసింది. యూట్యూబ్, ట్విటర్ల నుంచి ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులు, వీడియోలను తొలగించాలని ఆదేశించింది. ఈ డాక్యుమెంటరీ నిష్పక్షపాతంగా లేదని పేర్కొంది. వలసవాద ఆలోచనా ధోరణి కనిపించిందని పేర్కొంది.ప్రధాన మంత్రి


(మిగతా 2లో)




## అన్నాడీఎంకే పళని స్వామిదే

చెన్నై, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) తమిళనాడు రాజకీయ పార్టీ ఏఐడీఎంకే పార్టీ చీఫ్ గా పళనిస్వామి ఉంటారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామి ఉంటారని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అన్నాడీఎంకే పార్టీపై తన అధిపత్యాన్ని నిలుపుకోవడానికి పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలకు బ్రేక్ వేసింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఓ పన్నీర్ సెల్వం (ఓపీఎస్) వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టు నిర్ణయంతో పళనిస్వామి వర్గం సంబరాల్లో మునిగిపోయారు. విజయ సంకేతం చూపిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. గత ఏడాది జూలై


(మిగతా 2లో)


# ఆయన ఒక్క చిటికేస్తే చాలు

**శ్రీకాళహస్తి:**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోంది. అడుగడుగునా ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు. లోకేష్ కూడా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అయితే.. లోకేష్‌కు వస్తున్న ఇంతటి ఆదరణను చూసి వైసీపీ ఓర్చుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోంది. ఏకంగా పోలీసులే రంగంలోకి దిగి పాదయాత్రలో కనీసం మాట్లాడేందుకు కూడా మైక్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారంటే లోకేష్ ఏ పరిస్థితుల్లో పాదయాత్ర చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ ఒక ఎత్తయితే పోలీసులే.. లోకేష్‌పైన ఐదారు కేసులు పెట్టడం గమనార్హం. ఈ వరుస చర్యలన్నీ లోకేష్ పాదయాత్రకు తీవ్ర అడ్డంకులుగా మారాయి. అయినా సరే ఎక్కడా వెనక్కి తగ్గకుండా లోకేష్ పాదయాత్ర 24 రోజులు పూర్తి చేసుకుంది.

### తొడగొట్టి చెబుతున్నా..!

పోలీసులు, ప్రభుత్వం చర్యలతో విసిగిపోయిన నారా లోకేష్.. తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. శ్రీకాళహస్తిలో జరిగిన సభలో ఓర్పు, సహనాన్ని



పరీక్షించకండంటూ తొడ కొట్టారు లోకేష్. ' చంద్రబాబు ఒక చిటికేస్తే చాలు.. వైసీపీ మూకల సంగతి ఇప్పుడే చూస్తాం.. కట్ డ్రాయర్‌తో ఊరేగిస్తాం. రాబోయేది మా టీడీపీ ప్రభుత్వమే. పోలీసులకు పోస్టింగులు ఇచ్చేది నేనే.. అది గుర్తుంచుకోండి. నన్ను ఇంతలా ఇబ్బందులు పెడుతున్నారు. మరోవైపు మా నాన్న గారు చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారు. శ్రీకాళహస్తిలోని బడా చోర్ సంగతులు అన్నీ నాకు తెలుసు. చట్టాలు కొంతమంది చుట్టాలు అవుతున్నాయి. బడా చోర్ ఏమేమి దోపిడీ చేస్తున్నాడో తెలుసు. చరిత్రను బయటకు లాగుతా. అన్నిటిపైనా తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటా. ఇక్కడ ఎమ్మెల్యే ఇసుక దోపిడీ చేస్తే కేసు ఉండదు కానీ.. నేను స్టూల్ ఎక్కి మాట్లాడితే కేసు పెడతారా..?. ఇదేం న్యాయం ' అంటూ పోలీసు అధికారులతో నారా లోకేష్ తీవ్ర వాగ్వాదానికి దిగారు. లోకేష్ మాట్లాడుతున్నంత సేపు అభిమానులు, కార్యకర్తలు 'జై తెలుగుదేశం.. జై జై నారా లోకేష్' అంటూ నినాదాలతో హోరెత్తించారు.మరోవైపు.. ఇవాళ జరిగిన నారా లోకేష్ పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏర్పేడులోని మర్రిమంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లోకేష్?పై దాడి చేసేందుకు వైసీపీ మూకల ఏర్పాట్లు చేసుకున్నాయి. స్కూల్ లోపల 15 మంది దుండగులు పోగైనట్లు టీడీపీ శ్రేణులు పసిగట్టాయి. వెంటనే పోలీసులకు


(మిగతా 2లో)




# తజికిస్థాన్ ను కుదిపేసిన భారీ భూకంపం

**న్యూ ఢిల్లీ :**

సెంట్రల్ ఆసియా దేశమైన తజికిస్థాన్ ను భారీ భూకంపం కుదిపేసింది. గురువారం తెల్లవారుజామున 5:37 గంటల సమయంలో అక్కడ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.8గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. గోర్నో-బదక్షన్ ప్రాంతంలో భూమికి 20.5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు యూఎస్‌జీఎస్ పేర్కొంది. ఆ తర్వాత 20 నిమిషాలకు 5.0 తీవ్రతతో అదే ప్రాంతంలో మరో భూకంపం సంభవించినట్లు వెల్లడించింది. ఒక్కసారిగా భూమి కంపిచడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్లలో నుంచి బయటకు పరుగుతు తీశారు. అయితే ఈ భూ ప్రకంపనల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు.

# భారత్ భళా...

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. భారత జీ20 అధ్యక్షతన కేంద్ర బ్యాంకుల డిప్యూటీలు బుధవారం రెండోసారి సమావేశం అయ్యారు. ఆయా దేశాల ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల అధినేతలు శుక్రవారం జత కలుస్తున్నారు. జీ20 సమావేశాల్లో వీరు పాల్గొనడం ఇదే తొలిసారి. సమావేశంలో ఎక్కువగా ఉక్రెయిన్ యుద్ధం, పరిణామాల గురించే చర్చిస్తారని తెలిసింది. 2023 సవాళ్లతో కూడిన మరో ఏడాదిగా మారుతోందని ఐఎంఎఫ్ ఆందోళన చెందుతోంది. ద్రవ్యోల్బణం తగ్గేందుకు, దిగువకు చేరిన వృద్ధి రేటు పైకి వచ్చేందుకు టర్నింగ్ పాయింట్ అవుతుందని అంచనా వేస్తోంది. 'ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వృద్ధి 2.9 శాతానికి నెమ్మదిస్తుందని మా అంచనా. 2024లో 3.1 శాతానికి పెరుగుతుందని ఆశిస్తున్నాం' అని జార్జీవా తెలిపారు. 21వ శతాబ్దంలో ప్రపంచ ఎదుర్కొంటున్న సమస్యలు, బహుళ దేశాల అభివృద్ధి బ్యాంకుల పటిష్ఠం, భవిష్యత్తు నగరాల నిర్మాణం, ఆర్థిక సమ్మిళత కోసం డిజిటల్ పబ్లిక్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లివరేజీ పెంపొందించడంపై సమావేశంలో చర్చిస్తామన్నారు. జీ20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశాలు ఈ నెల 24, 25న నిర్వహించనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంయుక్తంగా అధ్యక్షత వహించనున్నారు. అప్పుల పునర్వ్యవస్థీకరణ గురించి ఈ సమావేశంలో చర్చిస్తారని తెలిసింది. 'బెంగళూరులో ఈ వారం మేం వ్యక్తిగతంగా కలుస్తున్నాం. పబ్లిక్, ప్రైవేటు రుణదాతలు, రుణ గ్రహీత దేశాలు కలిసి పనిచేసేందుకు మార్గం సుగమం చేస్తాం. లోపాలను సరిచేసేందుకు ప్రయత్నిస్తాం' అని జార్జీవా పేర్కొన్నారు.

# హైదరాబాదు చివరి నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్

**-నేడు ఆయన వర్ధంతి**

నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మహబూబ్ అలీ ఖాన్ రెండవ కుమారుడు. క్రీ.శ. 1911లో నిజాం మరణించడంతో ఇతడు ఏడవ అసఫ్ జా బిరుదుతో నైజాం పదవిని అలంకరించాడు. ఈయనే అసఫ్ జాహీ పాలకులలో చివరివాడు. ఇతడి పూర్తి పేరు " ఫతే జంగ్ నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అసఫ్ ఝా ఎఎఎ"ఇతడు ఏప్రిల్ 6, 1886లో హైదరాబాదులోని పురానీ హవేలీలో జన్మించాడు. టైమ్ పత్రిక 1937 సంవత్సరం నిజాంను ప్రపంచంలోని అత్యంత ధనవంతునిగా ప్రచురించింది. నిజాంలకు ఆదాయం ప్రధాన వనరుగా ఉన్న ""గోల్కొండ గని"". 19 వ శతాబ్దం, హైదరాబాద్, బేరర్లు ప్రపంచ మార్కెట్లో వజ్రాల సరఫరాదారులే. జమిందార్లు, చిన్న గడీదారులు, దొరలు నిజాం నవాబుకు కప్పం చెలించే వారు కప్పం ద్వారా వచ్చిన ఆదాయంతో ఎన్నో కట్టడాలు నిజాం నవాబులు నిర్మించారు. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం హైదరాబాదును స్వతంత్ర రాజ్యం చేయడానికి నిజాం ప్రయత్నించాడు. నిజాంతో అనేక సంప్రదింపులు జరిపిన భారత ప్రభుత్వం చివరకు సెప్టెంబరు 13, 1948న ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య జరిపి హైదరాబాదు సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసింది. 1956లో జరిగిన భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వలన నిజాం రాజ ప్రముఖ్ పదవి కోల్పోయాడు. ఇతడు 1957, 1962 సార్వత్రిక ఎన్నికలలో అనంతపురం, కర్నూలు నియోజకవర్గాల నుండి భారత పార్లమెంటుకు రెండు సార్లు ఎన్నికయ్యారు. ఇతడు 1967 సంవత్సరం ఫిబ్రవరి 24 తేదీన మరణించాడు. ఇతని హయాంలోనే నిజాం సాగర్ సరసు నిర్మించబడినదిఉస్మానియా విశ్వవిద్యాలయం 1918 వ సంవత్సరంలో స్థాపించబడింది. ఇది భారతదేశంలో అతిపెద్ద విశ్వవిద్యాలయాలలో ఒకటి. ప్రాథమిక విద్య తప్పనిసరి చేసింది, పేదలకు ఉచితంగా విద్య అందించారు. సిర్పూరు పేపరు మిల్స్, బోధన్ చక్కెర ఫాక్టరీ, అజంజాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్పబడినవి. నిజాం స్టేట్ రైల్వే నెలకొల్పబడింది. చిరాన్ ప్యాలెస్: హైదరాబాదులోని కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనంలో ఉన్న ప్యాలెస్. 1940లో నిర్మించబడిన చిరాన్ ప్యాలెస్, 400 ఎకరాల్లో విస్తరించి ఉంది. తెలంగాణ హైకోర్టు: 1920, ఏప్రిల్ 20న తెలంగాణ హైకోర్టు ప్రారంభించబడింది. రాజ్‌భవన్: హైదరాబాదులోని సోమాజీగూడ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనం ఈ రాజ్‌భవన్. ఇది రాష్ట్ర గవర్నరు అధికారిక నివాసంగా ఉపయోగపడుతుందిఆజా ఖానా ఎ జెహ్రా: మూసీ నది తీరంలో ఆజా ఖానా ఎ జెహ్రా అనే ప్రార్థన మందిరం ఉంది. నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్): హైదరాబాదులోని పంజగుట్టలో 1961లో నిర్మించిన ఆసుపత్రి.



# బీబీసీకి అండగా బ్రిటన్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

నరేంద్ర మోదీ పై వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసిన బీబీసీ కార్యకలాపాలను భారత దేశంలో నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. పూర్తిగా తప్పుడు అవగాహనతో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారని పేర్కొంది. హిందు సేన చీఫ్ విష్ణు గుప్త ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. మోదీపై రెండు భాగాలుగల డాక్యుమెంటరీని బీబీసీ ప్రసారం చేసిన సంగతి తెలిసిందే. బీబీసీ ఈ డాక్యుమెంటరీలో భారత దేశ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిందని విష్ణు గుప్త తన పిటిషన్‌లో ఆరోపించారు. అంతర్జాతీయంగా ఎదుగుతున్న భారత దేశానికి, మోదీకి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర ఫలితమే ఈ డాక్యుమెంటరీ అని పేర్కొన్నారు. మోదీ, భారత్ ఎదుగుదలను భారత దేశ వ్యతిరేక లాబీ, మీడియా, మరీ ముఖ్యంగా బీబీసీ జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పందిస్తూ, ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించింది. ఈ డాక్యుమెంటరీని ప్రభుత్వం నిషేధించడం సహా ఇతర అంశాలు ప్రత్యేకమైనవని తెలిపింది. పిటిషనర్ తరపున న్యాయవాది పింకీ ఆనంద్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ పూర్తిగా తప్పుడు అవగాహనతో కూడుకున్నదని జస్టిస్ సుందరేశ్ వ్యాఖ్యానించడంతో పింకీ మాట్లాడుతూ, దయచేసి ఈ డాక్యుమెంటరీ వెనుకగల నేపథ్యాన్ని గమనించాలని కోరారు. బ్రిటన్‌కు ప్రధాన మంత్రిగా ఓ భారతీయుడు రుషి సునాక్ ఉన్నారని, భారత దేశం ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని చెప్పారు. దీనిపై జస్టిస్ ఖన్నా మాట్లాడుతూ, "ఈ వాదన ఎలా సాధ్యమవుతుంది? మీరు పూర్తి సెన్సార్‌షిప్ విధించాలని కోరుకుంటున్నారా? ఏమిటిది?" అన్నారు. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, పాత్రికేయుడు ఎన్ రామ్, సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ ఇదే అంశంపై దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ జరిపింది. ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన లింక్స్‌తో కూడిన ట్వీట్లను తొలగించాలని ఎందుకు నిర్ణయించారో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూడు వారాల్లోగా ఈ వివరాలను సమర్పించాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణ ఏప్రిల్‌లో జరుగుతుందని తెలిపింది. బీబీసీ డాక్యుమెంటరీ వివాదంపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. డాక్యుమెంటరీ యాదృశ్చికంగా చేసింది కాదని, రాజకీయ కారణాలతోనే చేశారని ఘాటుగా విమర్శించారు. రాజకీయాలు విదేశాల నుంచి కూడా జరుగుతాయని, రాజకీయాల్లో తలపడలేని కొందరు మీడియా ముసుగులో ఇలాంటి పనులు చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రజలు ఇలాంటి వీడియోలను నమ్మబోరని, ప్రజాతీర్పు తమ ప్రభుత్వానికి అనుకూలంగా రాబోతోందని జై శంకర్ స్పష్టం చేశారు.

# అన్నాడీఎంకే పళని స్వామిదే

(మొదటిపేజీ తరువాయి)

11న జరిగిన అన్నాడీఎంకే జనరల్ కమిటీ సమావేశంలో ఎడప్పాడి పళనిస్వామిని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక చెల్లదంటూ ఓ.పన్నీర్‌సెల్వం, జనరల్ కమిటీ సభ్యుడు వైరముత్తు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి ఈ కేసులో ఈ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పారు. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ పళనిస్వామి వర్గం హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ కేసును విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం సింగిల్ జడ్జి తీర్పుపై స్టే విధిస్తూ పళని స్వామి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ తీర్పు ఇచ్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ పన్నీర్ సెల్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజు విచారణలో సుప్రీంకోర్టు నిర్ణయంతో అన్నాడీఎంకే పార్టీ తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి కొనసాగేందుకు అనుమతి ఇచ్చింది.

# ఆయన ఒక్క చిటికేస్తే చాలు

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ నేతలు సమాచారం ఇచ్చారు. ఎలిమెంటరీ.. అది కూడా చిన్న పిల్లలు చదివే స్కూల్?లో వైసీపీ నేతలకు ఏం పని..? అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. అయితే.. వైసీపీ నేతలతో పోలీసులు చర్చించిన తర్వాత ఎలాంటి ఇబ్బంది లేదు పాదయాత్ర చేసుకోవచ్చని టీడీపీ నేతలకు చెప్పడంతో కాస్త పరిస్థితి సద్దుమణిగింది. అయితే పోలీసుల తీరుపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాయి. 'అసలు మీరు లోకేష్ పర్యటనకు రక్షణగా వచ్చారా..? లేకుంటే వైసీపీ మూకలకు కాపలాగా వచ్చారా?' అంటూ పోలీసులను టీడీపీ నేతలు ప్రశ్నించారు. దీంతో కాసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది. మొత్తానికి చూస్తే.. ఈ వరుస ఘటనలను బట్టి లోకేష్ పాదయాత్రపై వైసీపీ ఏ రేంజ్‌లో పగబట్టిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ పాదయాత్ర చేశారు. ఆ యాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఒకవేళ ఇప్పుడు వైసీపీ వ్యవహరిస్తున్నట్లే.. అప్పుడు టీడీపీ ప్రవర్తించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో మరి.

# వివేకానందరెడ్డి హత్య కేసులో దోషులు ఎవరో తేల్చేసిన సీబీఐ !

**అవినాష్‌రెడ్డికి హత్య గురించి ముందే తెలుసు**

**ఘటనాస్థలిలో సాక్ష్యాలను చెరిపివేయడంలో కూడా అవినాష్‌రెడ్డి పాత్ర**

**హత్య కేసులో నిందితులు సునీల్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరి..**

**కుట్రపూరితంగా గుండెపోటు కథనాన్ని అల్లారని కౌంటర్‌లో పేర్కొన్న సీబీఐ**



**హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుపై హైకోర్టులో సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో సంచలన విషయాలు బయటపడ్డాయి. " వివేకా హత్య రోజు నిందితులందరూ భాస్కర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నారు. వివేకా మృతి సమాచారం కృష్ణారెడ్డి ద్వారా రాకముందే అవినాష్‌రెడ్డికి హత్య గురించి ముందే తెలుసు. ఘటనాస్థలిలో సాక్ష్యాలను చెరిపివేయడంలో కూడా అవినాష్‌రెడ్డి పాత్ర ఉంది. ఈ హత్య కేసులో నిందితులు సునీల్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరి.. ఉదయం 5:20 నిమిషాలకు భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నారు. వీరి ముగ్గురి ప్రమేయం బయటికి రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు" అని పేర్కొంది. ఇక నిందితుడు శివశంకర్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి చాలా జాగ్రత్తలు తీసుకున్నారని పేర్కొంది. వివేక మృతి విషయాన్ని తెలుసుకొని అవినాష్‌రెడ్డితో పాటు శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి పీఏ, రాఘవరెడ్డి పీఏ ఘటనా స్థలానికి చేరుకున్నారని, బెడ్రూమ్‌లో రక్తపు మడుగులో పడి ఉన్న వివేకాను చూసి గుండెపోటుతో మరణించారని స్థానిక నేత శశికళకు సమాచారమిచ్చారని సీబీఐ వెల్లడించింది. ఆ తర్వాత అవినాష్‌రెడ్డి తన సెల్‌ఫోన్ నుంచి రెండు నెంబర్లకు కాల్ చేసి వివేకా మృతిపై సమాచారం అందించారని సీబీఐ తెలిపింది. దీనికోసం పీఏ రాఘవరెడ్డి ఫోన్ కూడా ఉపయోగించినట్లు గుర్తించారు. వివేకాపై భారీగా రక్తపు మరకలు, గాయాలు స్పష్టంగా చూసినప్పటికీ ఘటనాస్థలానికి త్వరగా రావాలని సీఐని అవినాష్‌రెడ్డి కోరలేదు. వివేకా గుండెపోటు, తీవ్ర రక్తపు వాంతులు కావడంతోనే సహజంగా మరణించారంటూ డ్రామా క్రియేట్ చేశారు. వివేకా హత్య రూపకల్పనను కావాలనే అవినాష్‌రెడ్డి దాచిపెట్టినట్లు గుర్తించాం. కుట్రపూరితంగా గుండెపోటు కథనాన్ని అల్లారని కౌంటర్‌లో సీబీఐ పేర్కొంది.

# మందు పార్టీలకు అడ్డాగా రైతు వేదికలు

**కామారెడ్డి**

మన డబ్బులతో వాళ్లు సోకులు చేస్తూ రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిన వ్యక్తి కెసిఆర్. 24 కోట్ల జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్లో మద్యం మీద 30 వేల కోట్ల ఆదాయం వస్తే.. నాలుగు కోట్లున్న తెలంగాణలో 45 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డిలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈటల మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో దుబాయ్ బ్రతుకులు పోకపోగా దుబాయ్ నుంచి శవాలు వస్తున్నాయి. జైల్లో మగ్గిపోతున్నారు. కెసిఆర్ వ్యవసాయాన్ని నేను నియంత్రిస్త అన్నారు. ఎవరు ఏ పంట వేసుకోవాలో నేనే చెప్తా అన్నారు. కెసిఆర్ నిర్వాకం వల్ల పంటలకు సరైన ధర లభించడం లేదు. తప్పు చేశాడు కాబట్టే తేలు కుట్టిన దొంగలాగా కేసీఆర్ చప్పుడు చేయకుండా ఉంటున్నారని అయన అన్నారు. రైతు వేదికలు తాళాలు వేసి ఉన్నాయి. రాత్రిపూట మందు పార్టీలకు అడ్డాలుగా మారాయి. కోతులకు నెలవయ్యాయి.

ఒక లీటర్ పెట్రోల్ పోసుకుంటే కేంద్రానికి



కట్టే పన్ను 19.55 పైసలు అయితే రాష్ట్ర ప్రభుత్వానికి కట్టే పన్ను 37 రూపాయలని అన్నారు.

నిజామాబాద్ జిల్లా వారు మట్టిబిడ్డలు, వ్యవసాయాన్ని నమ్ముకున్న భూమి పుత్రులు. ఇక్కడ పుట్టిన వారు అయితే వ్యవసాయం లేదంటే దుబాయి వెళ్ళి కష్టపడి పనిచేస్తారు. దుబాయ్, బొగ్గుబాయి బ్రతుకులు పోవాలంటే తెలంగాణ రావాలి..ఇది కేసీఆర్ గారు ఇచ్చిన నినాదం. ఏం చెప్పిండు ఆయన వలసలు అన్ని ఆగిపోవాలి.. వెళ్ళిన వారంతా వాపస్ రావాలి అన్నారు. మరి నిజామాబాద్ జిల్లాలో వలసలు వాపస్ వచ్చాయా?

బొంబాయి, సోలాపూర్, భీమండిలో ఎలా బ్రతుకుతారో మీ అందరికీ తెలుసు. ఆ బ్రతుకులు తెలంగాణ వచ్చాక మారాయా నాణ్యమైన పసుపు, మొక్కజొన్నలు పండేది నిజామాబాద్ జిల్లాలో.. అతి ఎక్కువ పంటను తీసే జిల్లా నిజామాబాద్ జిల్లా.

కేంద్ర ప్రభుత్వం అంటే అవి కూడా మనం ఇచ్చిన పైసలే. మోడీ రు ఎప్పుడు కూడా డబ్బులకు నేను ఓనర్ను అని చెప్పలేదు. నేను ప్రజల జీతగాన్ని సేవ చేసే భాగ్యం భారత ప్రజానీకం ఇచ్చారు వారి రుణం తీర్చుకుంటున్నాను అని చెప్తారు. ఆయన కూడా పెన్షన్లకు, బెడ్ రూమ్ల కోసం, వ్యవసాయయంత్రపరికరాల కోసం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్, చిన్న రైతులకు 6000 రూపాయల రైతుబంధు.. పీఎంజిఎస్వై కింద రోడ్లకు డబ్బులు పంపిస్తారు.. కానీ ఎక్కడ కూడా నేను ఇచ్చాను.. నా ఫోటో పెట్టండి అని చెప్పని వ్యక్తి నరేంద్ర మోడీ అని అన్నారు.

కానీ కన్నీళ్లకు పరిష్కారం చూపించే నైపుణ్యం మా దగ్గర ఉంది. పేదల ఆకలికి పరిష్కారం చూపించే సత్తా బిజెపికి ఉంది. పెన్షన్లు, డబ్బులు బెడ్ రూమ్, రైతు బందు, రైతు బీమా ఇంకా పేదవాళ్ళకు అనేక పథకాలు తెచ్చుకుందామని అన్నారు. కౌలురైతులను కూడా ఆదుకుంటాము. ఇప్పుడున్న ప్రభుత్వం కంటే గొప్పగా పని చేసి చూపిస్తాం... నిండు మనసుతో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించండి అని ఈటల రాజేందర్ అన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## వంతెనను పరిశీలించిన బీజేపీ నేతలు



**అదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం తర్నం వంతెనను బీజేపీ నాయకులు మరోమారు పరిశీలించారు. నిన్నటివరకు దెబ్బతిన్న ఈ వంతెనపై టూవీలర్లు పాదచారులు రాకపోకలు సాగించేవారు. గోడ నిర్మాణంతో వంతెనపైనుండి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై ఇరువైపులా గోడలు నిర్మించడం, ప్రత్యామ్నయ దారి ఇరుకుగా ఉండటం, దూరభారం కావడంతో వాగు దాటి ప్రయాణిస్తున్నారు ద్విచక్ర వాహనదారులు , పాదచారులు అప్పటి వరదల ధాటికి కుంగి పోయిన బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మిచి ఉంటే ఈ అవస్థలు ఉండేవి కావని ఇది ముమ్మాటికి ఎమ్మెల్యే జోగు రామన్న తప్పిదమే అని బీజేపి నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. మంత్రిగా ఉన్న సమయంలోనే ముందుచూపుతో స్పందించి వంతెన నిర్మించి ఉంటే ప్రజలకు బాధలు తప్పేవని అన్నారు. పైగా ఇప్పుడు అంచనా వ్యయం పెరిగిందన్నారు..

## కోతి స్వైర విహారం

**తణుకు**

తణుకు మండలం మండపాక గ్రామంలో కోతి స్వైర విహారం చేస్తూ రెండ్రోజులుగా పలువురిపై దాడికి పాల్పడుతోంది. గురువారం ఉదయం నలుగురు వ్యక్తులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కోతి బుధవారం సైతం నలుగురిపై దాడికి పాల్పడింది. బాధితులు తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## భారీగా విదేశీ బంగారం స్వాధీనం

**రంగారెడ్డి**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లో భారి గా బంగారం స్వాధీనం అయింది. 8 కోట్ల విలువ చేసే 14.4 కేజీల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేసారు. సుడాన్ నుండి హైదరాబాద్ చేరుకున్న 23 మంది సూడాన్ జాతీయుల పై అనుమానం కలగడం తో వారిని క్షుణ్ణంగా పరిశీలించారు. వారి లో 4 గురి వద్ద అక్రమ బంగారం గుర్తించారు. బంగారాన్ని వివిధ చోట్లో దాచి తరలించే యత్నం చేసినట్లు గుర్తించారు.కస్టమ్స్ అధికారులను బురడి కొట్టించడానికి గ్రూప్ గా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు 23 మంది మహిళా ప్రయాణీకులు చేరుకున్నారు.
కస్టమ్స్ అధికారులకు ఏమాత్రం అనుమానం రాకుండా బంగారాన్ని షూ, పాదాల కింద, బట్టల మధ్య లో దాచి తరలించే యత్నం చేసారు. కేవలం బంగారాన్ని తరలించడానికే హైదరాబాద్ వారంతా చేరుకున్నారు. కస్టమ్స్ అధికారులను కన్ఫ్యూజ్ చేసి బంగారాన్ని తరలించే యత్నం రట్టయింది. కస్టమ్స్ బృందం చాకచక్యంగా వ్యవహరించి బంగారం బండారం బయట పెట్టింది.

## కుక్కలను పట్టుకోవడానికి 30 టీమ్ లు

**హైదరాబాద్**

హైదరాబాద్ అంబర్ పేట లో కుక్కల దాడి లో నాలుగేళ్ళ బాలుడు మృతి ని సీరియస్ గా తీసుకుంది. అధికార యంత్రాంగం కుక్కల నివారణ కు వరుస సమావేశాలు నిర్వహిస్తుంది. మొన్న మేయర్ విజయలక్ష్మి , నిన్న మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ , నేడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమీక్ష జరిపారు. మరోవైపు, దాదాపు 30 జీహెచ్ఎంపి బృందాలు కుక్కలను పట్టుకునేందుకు రంగంలో దిగాయి.

## ఎయిర్‌పోర్ట్‌లో హైడ్రామా

**న్యూఢిల్లీ**

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో హైడ్రామా నడిచింది.. ఢిల్లీ నుంచి రాయ్‌పూర్‌కు వెళ్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్‌ఖేరాను ఇండిగో విమానం నుంచి బలవంతంగా కిందకు దింపేశారు. రాయ్‌పూర్‌లో ఏఐసీసీ ప్లీనరీ సమావేశాలకు వెళ్తున్న పవన్‌ఖేరాను ఫ్లైట్ నుంచి కిందకు దింపేయడంతో కాంగ్రెస్ నేతలు ఎయిర్‌పోర్ట్‌లో ధర్నా చేపట్టారు. రన్‌వేపై కాంగ్రెస్ నేతలు బైఠాయించడంతో ఇండిగో విమానం అక్కడే నిలిచిపోయింది. రణదీప్ సూర్జేవాలతో కేసీ వేణుగోపాల్ కూడా రన్‌వేపై బైఠాయించారు. దీంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రధాని మోదీపై పవన్‌ఖేరా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. అసోం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదయ్యింది.ఇవాళ ఇండిగో ఫ్లైట్ 6ఇ-204లో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ వెళ్తున్నారని కాంగ్రెస్ ట్వీట్ చేసింది . అందరూ ఫ్లైట్ ఎక్కారు, అదే టైంలో మా నాయకుడు పవన్ ఖేడా ఫ్లైట్ దిగమని అడిగారు విమాన అధికారులు. అయితే, ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో రేపటి నుంచి కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

# తిరుపతిలో రామానుజాచార్య జయంతి...

**తిరుపతి:**

హిందువుల పుణ్యక్షేత్రం తిరుపతి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన ఈ క్షేత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక రాజధాని" అని అంటారు. శ్రీ మహా విష్ణువు స్వయంభుగా అవతరించిన ఎనిమిది క్షేత్రాలలో ఇది ఒకటి. రామానుజాచార్యులు కొండ కింద గోవిందరాజస్వామి ఆలయాన్ని ఏర్పాటు చేయడంతో తిరుపతి చరిత్రకు బీజం పడింది. ఈ చారిత్రక నగరం మరో రెండు రోజుల్లో పుట్టిన రోజుని జరుపుకోనుంది. తిరుపతి నగరం క్రీ.శ.1130లో ఫిబ్రవరి 24న ఆవిర్భవించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం ఫిబ్రవరి 24, శుక్రవారం నాడు తన 893వ పుట్టినరోజును జరుపుకోనుంది. 893 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 24వ తేదీన శ్రీ వైష్ణవ సన్యాసి భగవద్ రామానుజాచార్యులు ప్రస్తుతం నగరం నడిబొడ్డున ఉన్న గోవిందరాజ స్వామి ఆలయానికి పునాది వేశారు. ఈ నగరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చారు. పట్టణ అభివృద్ధికి నాంది పలికారు.తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి గతేడాది ఫిబ్రవరి 20న పురాతన శాసనాలను తెప్పించారు. ఇందులో ఈ నగరానికి 1130 ఫిబ్రవరి 24న రామానుజాచార్యులుశంకుస్థాపన చేసినట్లు రుజువులుదొరికాయి. ఈ ఆధారాలు టీటీడీ ఆధ్వర్యంలోని గోవిందరాజ ఆలయంలో వెలుగులోకి వచ్చాయి.సౌమ్య నామ సంవత్సరం ఉత్తరా నక్షత్ర సోమవరం ఫాల్గుణ పౌర్ణమి నాడు రామానుజులు గోవిందరాజుల పీఠాధిపతిని ప్రతిష్టించి, నిత్య కైంకర్యములు చేసి, నాలుగు మాడ వీధులను అగ్రహారాలతో తిరుపతిని నిర్మించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత దేవాలయం చుట్టూ ఉన్న ఇతర సంఘాలు తిరుపతిగా మారాయి. ఈ క్షేత్రం నేడు భారతదేశంలో హిందువుల ఆరాధనకు చిహ్నంగా మారింది. యు ప్రపంచంలోని అత్యంత ధనిక పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఉంది, "అని భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అంతేకాదు. రామానుజుల రాకకు ముందు తిరుపతి లేదన్నారు. తిరుచానూరులో శ్రీవారి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పండుగల కోసం అనేక ప్రదేశాలు ఉన్నాయి.. కానీ మరే ఇతర నగరంలో కూడా ఆ నగర స్థాపనకు ఖచ్చితమైన తేదీ లేదు, "అని చెప్పారు.' 'తిరుమల ఆలయంలో సమతా ధర్మాన్ని స్థాపించి, పూజా కైంకర్యములను రూపొందించిన భగవద్ రామానుజులు తిరుపతి నగరానికి మూలకర్త. క్రమంగా చుట్టూ అగ్రహారాన్ని నిర్మించి దానికి తన గురువు పేరిట రామానుజపురం అని నామకరణం చేశారు. అందుకే ఇది చాలా కాలం పాటు రామానుజ పురంగా ??గౌరవించబడింది. "ఈ పట్టణాన్ని మొదట గోవిందరాజ పట్టణం అని, తరువాత రామానుజ పురం అని, 13వ శతాబ్దం ప్రారంభం నుండి తిరుపతి అని పిలిచేవారు" అని మ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. తిరుమలకు ముఖద్వారమైన తిరుపతి లాంటి నగరానికి, శ్రీవేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న పుణ్యక్షేత్రానికి కూడా జన్మదిన వేడుకలు ముఖ్యమన్నారు ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డతిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ గోవిందరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ రామానుజాచార్యుల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పౌర సంఘం అనేక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్లాన్ చేసింది.

# వందే భారత్ కు భారీగా ఆదరణ

**విజయవాడ :**

సంక్రాంతి కానుకగా.. ఏపీ-తెలంగాణ మధ్య పట్టాలెక్కిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల ఆదరణ పెరుగుతోంది. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య రాకపోకలు సాగిస్తున్న ఈ ట్రైన్‌లో.. సగటున 140 శాతానికి పైగా ఆక్యుపెన్సీ రేషియో నమోదవుతోందని అధికారులు వెల్లడించారు. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 17 వరకు.. 29 ట్రిప్పుల్లో.. సికింద్రాబాద్-విశాఖపట్నం రైల్లో 47వేల 55 మంది.. విశాఖపట్నం-సికింద్రాబాద్ రైల్లో 44వేల 938 మంది ప్రయాణించారు. ఇటు సికింద్రాబాద్ -విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో సగటున ఒక ట్రిప్‌లో 1,623 మంది ప్రయాణిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. వీరిలో అత్యధికంగా సికింద్రాబాద్ నుంచి 1,099 మంది, విజయవాడలో 341 మంది, వరంగల్‌లో 76, ఖమ్మంలో 55 మంది ఈ రైలు ఎక్కుతున్నట్టు గుర్తించారు. రాజమండ్రి నుంచి 52 మంది ప్రయాణిస్తున్నారు. విశాఖపట్నం-సికింద్రాబాద్ వందే భారత్‌లో సగటున ఒక ట్రిప్‌లో 1,550 మంది ప్రయాణిస్తున్నారు. అత్యధికంగా విశాఖ




పట్నంలో 1,049 మంది, విజయవాడలో 297, రాజమండ్రిలో 138, వరంగల్‌లో సగటున 24, ఖమ్మంలో 41 మంది ఈ రైలు ఎక్కుతున్నారని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్- విశాఖపట్నం రైలు కంటే.. విశాఖపట్నం-సికింద్రాబాద్ రైలులో ప్రయాణికుల రద్దీ కొంత తక్కువగా ఉంటోందని గుర్తించారు. విశాఖపట్నం నుంచి ఈ రైలు తెల్లవారుజామున 5.30 గంటలకే బయల్దేరుతుంది. అంత పొద్దున రైల్వే స్టేషన్‌కు చేరుకోవడం ఇబ్బందిగా ఉన్నవారు.. కాస్త లేటుగా బయల్దేరే రైళ్లను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చేవారు.. ముందురోజు రాత్రే విశాఖ చేరుకొని తెల్లవారుజాము వరకు ఎదురు చూడటం ఇబ్బందిగా మారుతోంది. దీంతో వేరే ట్రైన్లలో వస్తున్నారు. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల ఆదరణ బాగుంటుందని చెబుతున్నారు.

# నెల్లూరు వైసీపీలో ముసలం

**నెల్లూరు :**

ఏపీలో ఎన్నికలకు మరో ఏడాదిన్నర సమయం ఉంది. ఇప్పటి నుంచే రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీలో అసంతృప్తి గళాలు కలవరపెడుతున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగరేశారు. తాజాగా ప్రకాశం జిల్లాలోని మరో నియోజకవర్గంలో ధిక్కార స్వరం వినిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌పై సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు భగ్గుమంటున్నారు. ఏకంగా టీడీపీకి కోవర్ట్ అంటూ ముద్ర వేశారు.కొండేపి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ వరికూటి అశోక్‌బాబు సొంత పార్టీని నాశనం చేస్తున్నారని అసమ్మతి నేతలు మండిపడ్డారు. అనుచరులతో కలిసి ఇసుక, మద్యం, బియ్యం అక్రమ వ్యాపారాలు చేయిస్తూ దోచుకుంటున్నారని ధ్వమజెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అశోక్‌బాబు టీడీపీకి కోవర్టుగా పని చేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బొట్ల రామారావు విమర్శించారు. ఇప్పుడు నిజమైన నేతల్ని, పార్టీ కార్యకర్తల్ని పక్కకు నెట్టి తన మనుషులను ఏజెంట్లుగా పెట్టి అన్ని మండలాల్లో మాఫియా నడుపుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఇసుక, మద్యం, బియ్యం వ్యాపారాలు చేయిస్తూ మామూళ్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. త్వరలోనే ఇంఛార్జ్ బాధ్యతల నుంచి ఆయన్ను అధిష్ఠానం తప్పిస్తుందన్నారు. అలా జరగని పక్షంలో మార్చి నెలాఖరున నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అశోక్‌బాబు బాధితులు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు తాడేపల్లి వరకు పాదయాత్రగా వెళ్లి ఇంఛార్జిని మార్చాలని ఒత్తిడి తెస్తామన్నారు.టీడీపీ కోవర్టుగా పనిచేస్తున్న అశోక్‌బాబును నియోజక వర్గంలో లేకుండా తరిమికొడతామన్నారు కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ. పార్టీ కార్యక్రమాలు తనకు తెలియకుండా మండలంలో నిర్వహిస్తున్నారని జరుగుమల్లి జెడ్పీటీసీ సభ్యురాలు చంద్రలీల ఆరోపించారు. కుటుంబ విషయాల్లో అశోక్‌బాబు జోక్యం చేసుకుంటూ తనను ఇబ్బంది పెడుతున్నారని మరో నేత ఆరోపించారు.2019 ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్యే స్వామి గెలుపునకు కృషి చేసింది అశోక్ బాబు కాదా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో పార్టీ అధిష్టానాన్ని బ్లాక్‌మెయిల్ చేయలేదా అన్నారు. టీడీపీ వారి దగ్గర డబ్బులు తీసుకోలేదా.. డబ్బులు తాకే అలవాటు ఆయనకు ఉంది కాని తమకు లేదన్నారు. తాము పార్టీ కోసం కష్టపడుతున్నామని.. మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. 'అశోక్ బాబు నువ్వు నీ ఆరోపణలకు కట్టుబడి ఉంటే ఏ గుడిలోనైనా లేదా వైఎస్ఆర్ విగ్రహం వద్ద అయినా ప్రమాణం చేయడానికి మేము రెడీ నువ్వు రెడీయా' అంటూ సవాల్ చేశారు.ఇటీవల కొండేపిలో టీడీపీ ఎమ్మెల్యే స్వామి నిరసన కార్యక్రమం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సందర్భంలో సీఎం జగన్‌ను విమర్శించారని అందుకు ప్రతిగా అశోక్‌బాబు ఖండిస్తారని తామంతా ఎదురు చూశామని.. కానీ అలా చేయలేదన్నారు. ఆ తర్వాత జరిగిన గృహసారథుల సమావేశంలో తమను టీడీపీ కోవర్టులని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మొత్తం మీద కొండేపి నియోజకవర్గ ఇంఛార్జ్ అశోక్‌బాబును సొంత పార్టీ నేతలే టార్గెట్ చేశారు. అంతేకాదు అశోక్‌బాబుపై పల్నాడు జిల్లా జానపాడుకు చెందిన రైతులు కరపత్రాలు విడుదల చేశారు. తమను మోసం చేశారని ఆరోపించారు.

## ఊర కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

**కాగజ్ నగర్**

అడవి నుండి దారి తప్పి ఊరులోకి వచ్చిన చుక్కల దుప్పిని ఊర కుక్కలు వెంటాడటంతో తీవ్ర గాయాలు అయిన సంఘటన కొమురం భీం జిల్లాలో చోటుచేసుకుంది. గురువారం ఉదయం కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ విలేజ్ నంబర్ 9 గ్రామంలోకి ఒక చుక్కల దుప్పి దారి తప్పి వచ్చింది. చుక్కల దుప్పిని చూసిన ఊరు కుక్కలు దాని మీదకు ఎగబడటంతో అది తప్పించుకునే ప్రయత్నంలో పరిగెత్తి ఫెన్సింగ్ కంచ పొదల్లో చిక్కుకొంది. తీవ్రమైన గాయాలతో అరుపులు పెడుతుండడంతో గుర్తించిన గ్రామస్తులు అటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ చుక్కల దుప్పిని వాహనంలో కాగజ్ నగర్ పశు వైద్యశాలకు తీసుకు వెళ్ళారు. పశువైద్యులు విజయ్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి తల, గదవ భాగంలో తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం అందించారు..

## గంజాయి స్వాధీనం

**ఏలూరు**

పెదపాడు మండలం కలపర్రు టోల్ గెట్ వద్ద 74 లక్షల విలువ చేసే అక్రమ గంజాయివి పట్టుకున్నట్లు జిల్లాఎస్పీ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు.. ఏలూరు జిల్లా పోలీస్ కార్యా లయంలో అయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఏజన్సీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న 735 కిలోల గంజాయిని కలపర్రు టోల్ గెట్ వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడినట్లు ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు.. ఈ ఘటనలో ఒకరిని అదుపులోకి తీసుకుని,గంజాయి తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.. అక్రమ గంజాయి ముఠాకి చెందిన మరి కొంతమంది కోసం గాలింపు చర్యలు చేపట్టి నట్లు ఎస్పీ తెలిపారు..

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ

**గోనెగండ్ల**

హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న (పేరెంట్స్ లేని) విద్యార్థులకు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం హెచ్ఎం అయ్యస్వాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరన్న, ఖాజ, సలీం, నంది, యుటిఎఫ్ నాయకులు నరసింహ, బాబు, రామన్, జిక్రియ, బతకన్న, రామకృష్ణ, మరియు వీరాంజిని, ఉదయ్, సిరాజ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్, పోలీసుల మధ్య వాగ్వాదం

**తిరుపతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర గాజుల మండ్యం వద్ద గురువారం ప్రారంభం అయింది. అయనకు స్థానిక తెలుగుదేశం నాయకులు ప్రజలు భారీగా చేరుకొని క్రేన్ సహాయం ద్వారా గజమాలను వేసారు. అనంతరం ప్రసంగిస్తున్న నేపథ్యంలో నారా లోకేష్ కు ఎస్సై కు మధ్య వివాదం చెలరేగింది. ఎలక్షన్ కోడ్ ఉన్నందున లోకేష్, తెలుగుదేశం నాయకులను ఇక్కడి నుండి త్వరగా వెళ్లాలంటూ పోలీసులు సూచించారు. నారా లోకేష్ ఎస్ఐ తో మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ లో మా పాదయాత్ర నే గుర్తుందా. మా వాళ్ల పైనే దాడులు జరుగుతాయి అంటూ వాదించుకున్నారు.ఈ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తగ్గేదే లేదంటూ ముందుకు సాగారు.

## పల్లెలో మరో మద్యం షాపు వద్దు

కడప



నగరం,49 వ డివిజన్ పరిధిలోని ఆలంఖాన్ పల్లెలో ఇళ్ళ మధ్య మరో మద్యం షాపు ఏర్పాటు తగదని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు .గురువారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం నందు సిపిఐ నాయకులు స్థానికుల సంతకాల తో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ ఆలంఖాన్ పల్లెలో ఎస్సీ కాలనీకి ఎదురుగా ప్రభుత్వ మద్యం షాపు ఏర్పాటు చేస్తుండటం సిగ్గుచేటన్నారు.ఇప్పటికే ఆలంఖాన్ పల్లె సమీపంలో 3 మద్యం దుకాణాలు ఉండగా మరో మద్యం షాపు ఏర్పాటు చేస్తుండటం దారుణమన్నారు. ఊరి మధ్యలో నివాసిత ప్రాంతంలో ఈ రకంగా ప్రభుత్వమే మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల సంబంధిత ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. తక్షణమే అక్కడ మద్యం షాపు ఏర్పాటును విరమించుకోవాలని, లేకపోతే స్థానిక ప్రజానీకంతో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె సి బాదుల్లా, ఆలంఖాన్ పల్లె సిపిఐ నాయకులు చెంచయ్య, నాగరాజు, సోమారపు సుబ్బరాయుడు, నగర కార్యవర్గ సభ్యులుభాగ్యలక్ష్మి,వీరాంజనేయులు, మైనుద్దీన్ తదితరులున్నారు.

# రాజధాని గందరగోళం తీరేదెన్నడో!!

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదీ అంటే మాత్రం... కొద్ది సేపు ఆలోచనలో పడిపోతారు. అమరావతా ? విశాఖపట్నమా ? అని కొద్ది సేపు థింక్ చేస్తారు. విద్యార్థులు, సామాన్యుల సంగతి పక్కన పెడితే.. ఏపీ రాజధాని ఏది అనే ప్రశ్నకు... రాజకీయ నేతల నుంచి ఒకే సమాధానం రావడం లేదు. రాష్ట్ర రాజధానిపై అదే గందరగోళం. అవే సందేహాలు. రోజుకో భిన్నాభిప్రాయం.. !ప్రజా జీవనానికి సంబంధించి ఏదైనా సమస్య ఏర్పడితే.. ఎక్కువ మంది సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం దొరకాలని ఆశిస్తారు. కానీ.. అదే సమస్య, దాని పరిష్కారం.. ఎన్నికల రాజకీయాలతో ముడిపడి ఉంటే మాత్రం.. పొలిటికల్ పార్టీలు దాన్ని అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తాయి. సమస్యను సాల్వ్ చేయడంలో కన్నా... దాన్ని కొనసాగించి, రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంటాయి. ప్రజాస్వామ్యంలో ఈ వైఖరి తప్పుకదా ? అని సాధారణ ప్రజలు అనుకోవచ్చు. కానీ ఓట్ల సాధనే లక్ష్యంగా సాగుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో... తప్పు, ఒప్పుల గురించి పార్టీలు ఆలోచించాలని మనం ఆశించడం కూడా అత్యాశే అయిపోయింది."తాము మోసపోయామని ప్రజలను ఒప్పించడం కన్నా.. ప్రజల్ని మోసం చేయడమే సులువు" అని అమెరికాకు చెందిన ప్రముఖ రచయిత మార్క్ వెయిన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల విషయంలో కొనసాగుతున్న రాజకీయాలు... వెయిన్ మాటలను ఇప్పుడు స్ఫురణకు తెస్తున్నాయి. ఏపీకి మూడు రాజధానులు ఉండాలా ? లేక సంప్రదాయంగా ఒకే రాజధాని.. అది కూడా అమరావతే అయి ఉండాలా ? ఈ అంశాల్లోనే ఇప్పుడు వివాదం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా పరిపాలన ప్రారంభించేందుకు అధికార పార్టీ ఓ వైపు వేగంగా పావులు కదుపుతోండగా... మరోవైపు విపక్షాలు మాత్రం ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతే అని నినదిస్తున్నాయి. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అమరావతి రాజధాని స్టేటస్ ను తొలగించలేవని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు.. మీరు ఇలాగే మాట్లాడుతూ ఉండండి.. మేము త్వరలోనే విశాఖ నుంచి గవర్నెన్స్ మొదలు పెడతామన్నట్లుగా... సీఎం జగన్ సర్కార్ చకచకా ఏర్పాట్లు చేసుకుంటూ పోతోంది.విశాఖ నుంచి పరిపాలన ప్రారంభించేందుకు సీఎం జగన్ ఆతృతగా ఉన్నారని.. ప్రభుత్వ తీరుని చూస్తే స్పష్టం అవుతోంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన పెట్టుబడిదారుల సమావేశంలో మాట్లాడుతూ... ఇదే విషయాన్ని క్లియర్ చేసిన ముఖ్యమంత్రి జగన్.. విశాఖ నుంచే ప్రభుత్వం పనిచేస్తుందని తేల్చి చెప్పారు. ఆ వెంటనే.. బెంగళూరులో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో... ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజధాని గందరగోళాన్ని మరింత పెంచాయి. మూడు రాజధానులపై కొత్త పల్లవి ఎత్తుకున్నారాయన. అసలు మూడు రాజధానులు అనేదే తప్పుగా వెళ్లిన సందేశమని... అది సమాచార లోపం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. పరిపాలన విశాఖపట్నం నుంచే జరుగుతుందని.. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను చూస్తే.. రాజధానిగా అదే ఉత్తమంగా అభివర్ణించారు. ఇన్నాళ్లూ... వైఎస్సార్సీపీ చెబుతూ వస్తోన్న మూడు రాజధానుల కాన్సెప్ట్ కు.. బుగ్గన వ్యాఖ్యలు వ్యతిరేకంగా ఉండటం గమనార్హం. 3 రాజధానులు అనేదీ ఏమీ లేదని.. విశాఖ ఒక్కటే ఏపీ కేపిటల్ అని.. బుగ్గన మాటల ద్వారా అర్థం అవుతోంది. మంత్రి మాటలు... రాజధానిపై వివాదాన్ని మరింత ముదిరేలా చేశాయి. అమరావతి కోసం కొట్లాడుతోన్న కృష్ణా, గుంటూరు రైతులకి వారి వాదాన్ని బలపరుచుకునే ఆయుధాన్ని అందించాయి. 2019లో ఏపీకి 3 రాజధానుల ఫార్ములా ప్రకటించిన వైఎస్సార్సీపీ సర్కార్... ఇందుకోసం రూపొందించిన చట్టాన్ని వివాదాలు, కోర్టు ఆదేశాలతో 2021లో వెనక్కి తీసుకుంది. మూడు ప్రాంతాలకు న్యాయం చేసేలా.. మూడు రాజధానుల కోసం సమగ్రమైన చట్టాన్ని మళ్లీ తీసుకొస్తామని ఆ సందర్భంగా సీఎం జగన్ ప్రకటించారు. వివాదం కోర్టుకి చేరగా... అమరావతినే రాజధానిగా కొనసాగించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. 6 నెలల్లో అభివృద్ధి చేయాలని ఆదేశించింది. ఈ తీర్పుని సవాల్ చేస్తూ.. ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టుని ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. ఇలా.. కేపిటల్ అంశం న్యాయస్థానాల్లో విచారణ దశలో ఉన్నా... అధికార పార్టీ విశాఖ కేంద్రంగా పరిపాలన ప్రారంభించేందుకు వేగంగా అడుగులు వేస్తుండటం.. అనేక సందేహాలు రేపుతోంది. నిజంగానే అన్నంత పనిచేస్తుందా ? లేక పెట్టుబడులను ఆకర్షించడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారా అనే క్వశ్చన్స్ ఉత్పన్నం అవుతున్నాయి. ఈ అంశాన్ని ఇలాగే వచ్చే ఎన్నికల వరకు నాన్చుతుందా ? అనే ప్రశ్నలు వస్తున్నాయి."మూడు రాజధానాలు అనేది మిస్ కమ్యూనికేషన్" అని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యాఖ్యానించిన రెండో రోజే... ప్రభుత్వ ప్రధాన సలహాదారు.. సీఎం జగన్ కి అత్యంత ఆప్తులు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మూడు రాజధానులకే వైఎస్సార్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. సజ్జల చెబితే.. జగన్ చెప్పినట్లే అనే టాక్ ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో ఉంది. దీన్నిబట్టి చూస్తే.. విశాఖను పరిపాలనా రాజధానిగా చేసినా... మూడు రాజధానుల అంశాన్ని వైఎస్సార్సీపీ ఇప్పట్లో పక్కన పెట్టే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. అధికార పార్టీ ప్లానేంటో.. విపక్షాలకూ అంతుచిక్కడం లేదని విశ్లేషకులు అంటున్నారు. విశాఖ.. మూడు రాజధానాలు.. అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి.. ! ఇలా మూడు అంశాలతో ముందడుగు వేస్తున్న వైఎస్సార్సీపీ... వ్యూహాత్మకంగా రాజధాని అంశంలో గందరగోళాన్ని కొనసాగిస్తోందని పొలిటికల్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తద్వారా టీడీపీ, జనసేన పార్టీలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోందని.... వచ్చే ఎన్నికల వరకు ఇదే స్ట్రాటజీతో సాగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అమరావతే రాజధానిగా ఉండాలని వాదించే వారికి.. గట్టి సమాధానం చెబుతోంది.. వైఎస్సార్సీపీ. 7,500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సింగపూర్ కన్నా 10 రెట్లు పెద్ద రాజధాని అని చంద్రబాబు గ్రాఫిక్స్ డిజైన్లతో ఆర్భాటం చేశారని.. ప్రభుత్వ కాంప్లెక్స్, శాసనసభ, సెక్రటేరియట్ తప్పిస్తే.. అక్కడ ఎలాంటి ఇతర నిర్మాణాలు చేపట్టలేదని విమర్శిస్తోంది. అమరావతి రాజధాని కాన్సెప్ట్ ద్వారా చంద్రబాబు సామాజిక వర్గం లబ్ధి పొందిందని... భూముల సేకరణ నుంచి వారికి ప్రయోజనాలు కల్పించే వరకు అన్ని అంశాల్లో "కుల" కోణం ఉందని ఆరోపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా... ఇతర ప్రాంతాల్లో ఈ వాదనను గట్టిగా వినిపిస్తూ... ప్రజల మద్దతు తమవైపే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. చంద్రబాబు చేసిన తప్పు తాము చేయమని... ఒకే దగ్గర కేంద్రీకృతమయ్యే అభివృద్ధికి తాము వ్యతిరేకమని చెబుతూ... దానికి ప్రత్యామ్నాయ ఆలోచనే మూడు రాజధానులు అని చెబుతోంది. తద్వారా ఒకే సమయంలో చంద్రబాబుకి చెక్ పెట్టడంతో పాటు.. మిగతా ప్రాంతాల్లో పూర్తిగా ఫ్యాన్ గాలి వీచేలా అడుగులు వేస్తోంది.ఈ మొత్తం పరిణామాలను చూస్తే... హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అమరావతిలో ఇప్పటికిప్పుడు రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నది స్పష్టం అవుతోంది. అదే సమయంలో... మూడు రాజధానాల విధానంపైనా పూర్తి క్లారిటీ ఇచ్చేందుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఇదే సమయంలో.. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలకు తొలి అడుగులు పడుతున్న సందర్భాన్నీ.. జగన్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోన్నట్లుగా కనిపిస్తోంది. మొత్తం మీద... రాజధాని విషయంలో ఏర్పడిన గందరగోళాన్నే తమకు అనుకూలంగా మలుచుకొని.. దాన్నే వచ్చే ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా ప్రయోగించాలని జగన్ పార్టీ భావిస్తోందని.. ఏపీ రాజకీయాలను దగ్గర నుంచి పరిశీలిస్తున్న నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరి... అంతా అధికార పార్టీ ప్లాన్ ప్రకారమే జరుగుతుందా.. ? లేక జగన్ పార్టీని ధీటుగా ఎదుర్కొనే వ్యూహాలను ప్రతిపక్షాలు సిద్ధం చేస్తాయా ? ఈ రాజకీయ చదరంగంలో ప్రజలు చివరికి ఎవరివైపు నిలుస్తారో చూడాలి.. !

## ఇంకా డోలి కష్టాలేనా

**విజయనగరం:**

ఏజెన్సీలో గర్భిణీల కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఆస్పత్రికి వెళ్లేందుకు కనీస సదుపాయాలు లేక? డోలీలనే నమ్ముకోవాల్సి వస్తుంది. ఈ ప్రయాణం వారి ప్రాణాల మీదకు కూడా తెలుస్తోంది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో డోలీలో ఆస్పత్రికి వెళ్లిన ఓ తల్లి? కడపులోనే బిడ్డను కోల్పోయి కన్నీరుమున్నీరవుతోంది. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం పనసబంద గ్రామానికి చెందిన గర్భిణి బానుకు ఈ ఉదయం పురిటి నెప్పులు వచ్చాయి. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో? గ్రామస్తులు, కుటుంబ సభ్యులు డోలీ కట్టి ఆమెను ఆస్పత్రికి తరలించారు. డోలీలో రావడం వల్ల? కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందని వైద్యులు తెలిపారు. డెలివరీ చేసి? ప్రాణం లేని బిడ్డను అప్పగించారు. బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉండి ఉంటే.. తమ బిడ్డ బ్రతికేదని ఆవేదన చెందుతున్నారు.కాగా, ఏపీలోని గిరిజన గ్రామాల్లో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.. సరైన రహదారి సౌకర్యం లేక ఆసుపత్రికి వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే డోలీలే ఇప్పటికీ దిక్కుగా మారాయి.. గిరిజనలపై మాటలతో ప్రేమ చూపించేవారే తప్ప.. వారి బ్రతుకులు మార్చే విధంగా మాత్రం ఆలోచన చేయడం లేదని విమర్శలు ఉన్నాయి.. ఏపీలో ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు అరకొరక సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన గర్భిణీ మహిళలు ఆసుపత్రులకు వెళ్లడానికి ప్రసవవేదన కు మించిన బాధలను భరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి..

## సీబీఐ విచారణకు హాజరుకాలేమన్న భాస్కరరెడ్డి

**హైదరాబాద్:**

వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీబీఐ విచారణకు హాజరుకాలేనన్నారు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి. వ్యక్తిగత పనులు, ముందస్తు కార్యక్రమాలు ఉన్నాయని, విచారణకు హాజరు కాలేనంటూ సీబీఐకి సమాచారం ఇచ్చారు భాస్కర్ రెడ్డి. దాంతో భాస్కర్ రెడ్డి తదుపరి విచారణకు మరోసారి నోటీస్ ఇచ్చేందుకు సిద్ధమైంది సీబీఐ. ఈ నోటీసులు అందుకున్నాక విచారణకు కావాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. కాగా, శుక్రవారం నాడు సీబీఐ విచారణకు హాజరుకానున్నారు అవినాష్ రెడ్డి. మరోవైపు ఈ కేసులో స్పీడ్ పెంచిన సీబీఐ.. బుధవారం నాడు హైదరాబాద్ సీబీఐ కోర్టులో 68 పేజీలతో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతల ఖర్చీఫ్

**హైదరాబాద్ :**

జి. సాయన్న 3 రోజుల క్రితం కన్నుమూసిన సంగతి తెలిసిందే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆయన ఆదివారం కన్నుమూశారు. 1994 నుంచి 2004 వరకు వరుసగా మూడు సార్లు, 2014, 2018 ఎన్నికల్లో కలిపి మె?త్తం 5 సార్లు ఈ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన మృతితో ఖాళీ అయిన ఈ స్థానంపై బీఆర్ఎస్ యువనేతలు ఫోకస్ పెట్టారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమైన ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. ఎవరికి వారు పైరవీలు చేయించుకోని టికెట్ రేసులో నిలిచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.2014 ఎన్నికల వరకు సాయన్న టీడీపీఎమ్మెల్యేగా ఇక్కడి నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన 2016లో టీఆర్ఎస్‌లో చేరగా.. 2018లో కారు గుర్తుపైనే పోటీ చేసి గెలిచారు. 2014 ఎన్నికల్లో ఇక్కడ టీఆర్ఎస్ అభ్యర్థిగా గజ్జల నగేశ్ పోటీ చేసి ఓడిపోయారు. 2018లో సాయన్నకు సీఎం కేసీఆర్ టికెట్ ఇవ్వటంతో.. గజ్జల నగేశ్‌కు ఛాన్స్ దక్కలేదు. సాయన్న రాకముందు నియోజవర్గ బాధ్యతలు నగేశ్ చూసుకునేవారు. దీంతో ఈసారి తనకే టికెట్ వస్తుందనే ధీమాతో ఆయన ఉన్నారు.ఇక కంటోన్మెంట్ నుంచి పోటీ చేసేందుకు ఇద్దరు యువనేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వారిద్దరూ మంత్రులు హరీశ్, కేటీఆర్ లకు సన్నిహితులు కావటంతో పోటీ మరింత పెరిగింది. తెలంగాణ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ ఈ సీటుపై కన్నేశారు. ఈయన మంత్రి హరీశ్ రావుకు అత్యంత సన్నిహితుడు. దీంతో మంత్రి ద్వారా టికెట్ పొందేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గతంలో అసెంబ్లీ టికెట్ కోసం పోటీపడినా.. అవకాశం దక్కలేదు. ఈ సారి మాత్రం టికెట్ సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విలూరుతున్నారు.రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఉన్న మన్నె క్రిశాంక్ కూడా ఈ సీటుపై కన్నేశారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే క్రిశాంక్.. మంత్రి కేటీఆర్‌కు సన్నిహితుడు. 2019 వరకు క్రిశాంక్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2014,18 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ వస్తుందని ఆశించినా.. భంగపాటు తప్పకపోవటంతో 2019లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. ఇదిలా ఉండగా.. కంటోన్మెంట్ టికెట్ తనకే వస్తుందని సాయన్న కూతురు లాస్య ధీమాగా ఉన్నారు. సాయన్నకు కుమారులు లేకపోవటంతో ఆయన కుమార్తె లాస్య వారసురాలిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆమె కవాడిగూడ నుంచి బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓడిపోయారు. సాయన్న రాజకీయ వారసురాలిని తనే అని.., బీఆర్ఎస్ అధిష్ఠానం టికెట్ తనకే కేటాయిస్తుందని ఆమె ధీమాగా ఉన్నారు. అయితే వీరిలో ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె క్రిశాంక్ మధ్యే పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు కంటోన్మెంట్ ఉప ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అసలు ఉప ఎన్నిక ఉంటుందా ? ఉండదా ? అనే చర్చ జోరుగా నడుస్తోంది. సాధారణంగా ఎంపీ లేదా ఎమ్మెల్యే రాజీనామా చేసినా, చనిపోయినా ప్రజాప్రాతినిధ్య చట్టం 151o ప్రకారం ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక నిర్వహిస్తారు. ఈ చట్టం ప్రకారం ఆగస్టు 20లోపు ఉప ఎన్నిక జరగాల్సి ఉంటుంది. కానీ తెలంగాణలో మరో 10 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి.లోక్‌సభ లేదా శాసనసభ గడువు ఏడాదిలోపు ముగిసేలా ఉంటే కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపుంతుంది. ఎన్నిక నిర్వహించడం కష్టమని ధ్రువీకరిస్తుంది. గంతలోనూ పలు ఉప ఎన్నికలను వాయిదా వేశారు. ఈ విధంగా చూస్తే.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకు చేరిన కంటి వెలుగు పరీక్షలు

**సిద్దిపేట**

తెలంగాణ వ్యాప్తంగా 50 లక్షలకు కంటి వెలుగు పరీక్షలు చేరాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. కంటి వెలుగు పరీక్షల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సిద్దిపేని అన్నారు. గురువారం నాడు సిద్దిపేటలోని 26వ వార్డు ఏకలవ్య సంఘం భవనంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు 1,68,062 మందికి కంటి పరీక్షలు నిర్వహించి సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో ఉంది. ప్రజలందరూ సీఎం కేసీఆర్ ని పెద్ద కొడుకులా భావిస్తున్నారు. ప్రజలకు ఆనంద భాష్పాలు వస్తుంటే ప్రతిపక్షాలకు కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పక్క రాష్ట్రాల వారికి కూడా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేస్తున్నాం. 16 లక్షల మందికి కంటి వెలుగులు ప్రసాదించిన నాయకుడు సీఎం కేసీఆర్. గతంలో చైనా నుంచి కళ్ళద్దాలు దిగుమతి చేసుకుంటే.. ఈసారి మేడిన్ తెలంగాణ కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నాం. పంజాబ్, ఢిల్లీ సీఎం లు ఈ పథకం బాగుందని కితాబిచ్చారు. రెండవ విడత కంటి వెలుగు కోసం రూ.250 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు.

## నరసింహుడి బ్రహ్మోత్సవాలలో అధికారుల అలసత్వం

**యాదాద్రి**

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణలో అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి యాభై లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల నిర్వహణకు కేటాయించినప్పటికీ అధికారుల అలసత్వం నిర్లక్ష్యంతో అసలు యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయా అన్నట్లుగా ప్రధాన కూడలిలో ఆలయ ప్రాంగణం భక్తులకు దర్శనమిస్తుంది. ఆలయం పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్వయంభు స్వామి వారి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రారంభమైన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై భక్తులు మండిపడుతున్నారు. 11 రోజులపాటు కొండ కింది నుండి పై వరకు లైటింగ్ కొరకు 48 లక్షల టెండర్ పిలిచి ఆ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ బ్రహ్మోత్సవం ప్రారంభమైనా లైట్లు వెలగకపోవడం, స్వామి వారి పాదాల చెంత లైట్లు ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ కోర్డింగుల కోసం సెట్టింగులు వేసి వాటికి హోర్డింగులు బిగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెప్పుకుంటున్నారు భక్తులు. వెంటనే ఆలయ అధికారులు అలసత్వం వీడి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రతిష్ట బ్రహ్మోత్సవాల వైభవం చాటే విధంగా ఏర్పాట్లు చేయాలని భక్తులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దుబ్బాక మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు

**దుబ్బాక**

సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రఘునందన్ రావు ను బద్నాం చేయడమే లక్ష్యంగా కొంతమంది పెట్టుకున్నారు. నన్ను తిట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. బిఆర్ఎస్ నేతలను చూస్తే దొంగనే దొంగ దొంగ అన్నట్టు కనిపిస్తోంది. అధికారం లో ఉన్న పార్టీ నేతలే ఎమ్మెల్యే ను విమర్శిస్తూ కాలం గడపడం బాధాకరమని అన్నారు.మంత్రులుగా చేస్తున్న నేతలు ఏది పడితే అది మాట్లాడడం ఇంకా బాధాకరం. దుబ్బాక వందపడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఓపెన్ చేయాలని అసెంబ్లీ లో కోరితే పక్కన పెట్టి.. కేవలం రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదు. నన్ను ఎన్ని తిట్టిన నాకు అభ్యంతరం లేదు నేను దుబ్బాక ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచి వస్తా. అసెంబ్లీ లో మైకు ఉందని మొన్న నామీద బద్నాం చేసే ప్రయత్నం చేశారు అయిన నేను కన్నీరు కార్చలేదు. దుబ్బాక లో అభివృద్ధి పనుల కోసం అడుగుతే ఎమ్మెల్యే ఏం చేయలేదని పదే పదే విమర్శించడం బాధాకరం. మొన్న రామాయంపేటకు మంత్రి హరీష్ రావు కాల్వలకు రిబ్బన్ కట్ చేసి ఇంటికి చేరకముందే కాల్వ తెగింది.. గట్లుంది మీ పనితనం. ఉప ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు కారు గుర్తు వద్దన్నందుకు మీరు కక్ష తీర్చుకుంటున్నారు. దుబ్బాక పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అయన ఆరోపించారు.

## సికింద్రాబాద్ లో బాంబు కలకలం

**హైదరాబాద్ :**

కింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బాంబు బెదిరింపు కలకలం రేపింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణానికి సిద్ధంగా ఉన్న బళ్లారి ఎక్స్‌ప్రెస్‌లో బాంబు ఉందంటూ ఎవరో బెదిరింపు కాల్ చేశారు. దీంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బెదిరింపు కాల్ రావడంతో రైల్వే రక్షక దళ, జీఆర్పీ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. పోలీస్ కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి నుంచి రైల్వే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణానికి సిద్ధంగా ఉన్న బళ్లారి ఎక్స్‌ప్రెస్‌లో బాంబు ఉందని బెదిరింపు కాల్ వచ్చింది.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్లో క్షుణ్నంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం బాంబు లేదని తేల్చి చెప్పారు. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. బాంబు బెదిరింపు ఆకతాయిల వ్యవహారంగా పోలీసులు భావిస్తున్నారు.

## మత్స్యావతార అలంకారంలో నరసింహుడు

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి...ఈ నెల 21వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మార్చి 3వ తేదీ వరకు జరగనున్నాయి .మూడవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మత్స్యావతార అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చాడు నరసింహుడు స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరించి మత్స్యావతార అలంకారంలో సేవపై ఆలయ తిరువిధుల్లో ఊరేగించారు..వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి సేవను ఊరేగించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## కక్ష్య పూరిత రాజకీయం చేస్తున్నారు

**కౌతాళం**

మా జాతీయ అధ్యక్షులు పుణ్యమా అని నువ్వు గెలిచి నీ ఆస్తుల కోసం కన్న తల్లి లాంటి పార్టీ కార్యాలయం దేవాలయలపై , అక్కడున్న అస్తుల మీద దాడికి తేగించవు అంటే నీకు మీ పిచ్చి పరాకాష్టకు రోజులు దగ్గర పడ్డాయి అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉలిగాయ్య అధికారం పార్టీ పై మండిపడ్డారు..మీ తుగ్లక్ పరిపాలనకు స్వసి పలికి ఒక్కసారి ప్రజల దగ్గరకి వచ్చి ప్రజ సమస్యల ను గాలికి వదిలి కక్ష్య పూరితమైన రాజకీయం చేయిస్తున్నారు. అంటే ప్రతిపక్ష నాయకుడుకి ,లోకేష్ వస్తున్నా ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి పనికి మలిన పనులకు నాంది పలుకుతున్నారనీ మా అధినాయకుడు ఫోటో లేకుండా ఈసారి నువ్వు గెలిచి మీసం మెలేయు వంశీ. అప్పుడు నువ్వు దమ్మున్న నాయకుడని నమ్ముతాము.మీ లాంటి గజ్జి కుక్కలు కుటుంబాల మధ్య చిచ్చుపెట్టలని చూస్తే ఖబడ్దార్ వంశీ, ప్రతి దానికి తిరిగి బహుమతి ప్రదానం చేస్తాం 2024 తరువాత వళు ్ళ దగ్గర పెట్టుకొని ఉండు వంశీ. మా అధినాయకుడు సహనాని పరీక్షించవద్దు మా నాయకుడు ఒక్క సైగ చేస్తే మీరు రోడ్ మీద కూడా తిరగలేని సందర్భాలు వస్తాయని అని అధికార పార్టీ పై మండిపడ్డారు. ఉలిగయ్య .కొంతమంది అధికార పార్టీకి వాత్తాసు పలుకుతున్నారనీ అధికారులు కూడా అలాంటి వారిని కూడా చట్టం దృష్టిలో దోషిగా నిలబడే రోజులు వస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ భర్త లక్కేగోవిందు, హాల్వి సిద్దప్ప, త్రిమూర్తులు, నాగేశ్వరావు, నాగేష్, పూజారి, బొంబాయి బాబు, యల్లప్ప , దుర్గయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు..

## టీడీపీ నేతల హౌస్ అరెస్టు

**విజయవాడ**

కృష్ణాజిల్లాలో టిడిపి నేతలు కొనకళ్ళ నారాయణరావు, కొల్లు రవీంద్ర లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు.

కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గన్నవరంలో వైసిపి రౌడీ మూకలు నియోజవర్గ కార్యాలయంలో చొరబడి చేసిన విధ్వంసంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలమీద నాన్ బెయిల్ కేసులు నమోదు చేసారని అన్నారు. సొంత బాబాయ్ హత్య కేసులో రాష్ట్ర పోలీసు వారు నిజాలు తీర్చలేక పోయారు గాని సిబిఐ ద్వారా రోజు రోజుకు నిజాలు బయటకు వస్తున్నాయి. ఈరోజు తెలుగుదేశం పార్టీ వారిపైన అక్రమ కేసులు పెడతానికి నాన్ బెల్ కేసులు పెడతానికి రాష్ట్ర పోలీస్ వారు ముందుకు వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించిన వారి పైన కేసులు పెట్టడం వల్ల కాక ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కేసు పెట్టడం పోలీస్ వారి పక్షపాత ధోరణికి నిదర్శనం.

సీఐ కనకరాజు గారి తలకు గాయాలు అవడానికి కారణమైన వారు ఎవ్వరో ప్రపంచానికి మొత్తానికి తెలుసని, గంటన్నర సిసి టివి ఫుటేజ్ ఉందని వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎస్పీ సుమోటో కేసుగా బుక్ చేసి చర్యలు తీసుకుంటున్నాము అని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని, రాత్రి నేను 5 ఫిర్యాదులు ఇచ్చి రసీదు తీసుకోవడానికి నాకు గంటన్నర టైం పట్టిందని పోలీసు వ్యవస్థ ఇంత దారుణంగా మారిందని ఇప్పటినుండి అయినా పోలీసులు నిష్పక్ష పాతంగా వ్యవహరించి న్యాయం చేయాలని ఆయన అన్నారు.

బూడిద కష్టాలు తీర్చండి
అక్రమ రవాణాను అరికట్టండి
బూడిద వల్ల అనారోగ్యాల పాలవుతున్నాం
ఎన్టీపీఎస్ అధికారులకు ఖిల్లా రోడ్డు వాసుల వినతి
ఆందోళనకు సంఘీభావం తెలిపిన సిపిఎం
ఇబ్రహీంపట్నం

డాక్టర్ ఎన్.టి.డి.పి.ఎస్ బూడిద వలన తీవ్ర కష్టాలు పడి అనారోగ్యం పాలు అవుతున్నామని కనీసం ఇంట్లో అన్నం తినే పరిస్తితి కూడా లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఖీల్లా రోడ్డు వాసులు.వెంటనే అధికారులు చర్యలు తీర్చుకోకపోతే తీవ్ర ఆందోళన చేపడతామని హెచ్చరిస్తూ బూడిద రవాణా చేస్తున్న లారీలను అడ్డుకున్నారు.వారి ఆందోళనకు సిపిఎం మండల కార్యదర్శి ఎం మహేష్ సంఘీభావం తెలిపారు. బాధితులకు అండగా నిలిచారు వెంటనే సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.వీటిపిఎస్ బూడిద రవాణాను మాఫియాగా మార్చి, కోట్లు ఆర్జిస్తున్నరని, స్థానికులకు కనీసం వసతులు కూడా కల్పించడం లేదని వాపోయారు.బూడిద చెరువునుండి రవాణా వెళ్ళే రోడ్డు మార్గాన్ని జనావాసాల నుండి మార్చాలని ప్రథమ డిమాండ్ చేశారు. అప్పటివరకు కనీసం గాలికి ధూళి లేకుండా నీళ్లు చల్లాలని, బూడిదను శుభ్రం చేయాలని కోరారు.

## టీడిపి తీర్థం పుచ్చుకున్న కన్నా

మంగళగిరి

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అయన అనుచరులు గురువారం మంగళగిరిలోని టీడిపి రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబుబు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలోకి రావడం శుభపరిణామం. కన్నాను మనస్ఫూర్తిగా టీడీపీలోకి ఆహ్వానిస్తున్నాం. కన్నాతో పాటు ముఖ్యమైన నాయకులు పార్టీలో చేరారు. రాష్ట్రంలో కన్నాకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.జాతీయ స్థాయిలో విద్యార్థి నాయకుడిగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా, మంత్రిగా, పలువురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశారు ఉన్నారు. కన్నాను పెదకూరపాడులో ఓడించాలని చూశాం కానీ టీడిపి వల్ల కాలేదు అంతటి గొప్ప నాయకుడు కన్నా లక్ష్మి నారాయణ. రాష్ట్రంలో సైకో పాలన పోవాలనే అందరిని కలుపుకొని ముందుకు పోతున్నామని అన్నారు.

# ఆదుకుంటున్న రియల్ రంగం

**హైదరాబాద్ :**

తెలంగాణ ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి ఎలా ఉంటుం దోనన్న సందేహాలు వచ్చాయి కానీ ఇప్పుడు ఆ రంగంలో జరుగుతున్న లావా దేవీలు, అభివృద్ధి మాత్రం.. ఊహించ నంతగా ఉంటున్నాయి. ఎనిమిదేళ్ల కిందట రిజిస్ట్రేషన్ల ఆదాయంతో పోలిస్తే.. ఇప్పుడు ఊహించనంతగా పెరిగింది. అప్పటి ఆదాయం ఇప్పుడు ఒక్క నెలలోనే వస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల మాత్రమే కాదు తెలంగాణ వ్యాప్తంగా లావాదేవీలు పెరిగాయి.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కొంత ముందు ప్రభుత్వా నికి స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రాబడి రూ.2,7000 కోట్లకు అటూ ఇటూగా వచ్చింది. ఈ ఏడాది ఇంకా నెలన్నర రోజుల సమయం ఉన్నప్పటికీ ఈ శాఖ ద్వారా రూ.12,624 కోట్ల రాబడి సమకూరింది. ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లతో రూ.5 వేల కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. అంటే మొత్తంగా ఈ రంగంలో రూ.17,600 కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. రానున్న 40రోజుల్లో రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.1200 కోట్లు, వ్యవసాయ రిజిస్ట్రేషన్లతో రూ.800 కోట్లు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ ఏడాది సరికొత్త రికార్డు నమోదు కానున్నదని అధికారవర్గాలు చెబుతున్నాయి. 2015–16లో రూ.3,370 కోట్లు ఖజానా రిజిస్ట్రేషన్ల ఆదాయం రాగా , 2016–17లో రూ.3,560 కోట్లు, 2017–18లో రూ.4,571 కోట్లు, 2018–19లో రూ.6,612 కోట్లు, 2019–20లో రూ.7,061 కోట్లు, 2020–21లో రూ.5,260 కోట్లు, 2021–22లో రూ.12,365 కోట్ల ఆదాయం వచ్చింది. వ్యవసాయ రిజిస్ట్రేషన్లతో మరో రూ.5 వేల కోట్ల ఆదాయం ఖజానాకు చేరింది. ఈ ఏడాది వ్యవసాయేతర రిజిస్ట్రేషన్ల రూపంలో 17.16లక్షల డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయి. ధరణి పోర్టల్‌కు 10.54 కోట్ల హిట్లతో ఇప్పటివరకు 30కోట్ల భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2014–15లో భూ లావాదేవీలు 8.26లక్షల డాక్యుమెంట్లతో నమోదు కాగా, తాజాగా గతేడాది 19.88లక్షలకు చేరుకున్నాయి. ఆదాయం నాలుగు రెట్లుకు, డాక్యుమెంట్లు మూడింతలకు పెరిగాయి. అత్యధికంగా హైదరాబాద్ చుట్టే రియల్ వ్యాపారం జోరందుకుంటోంది. ఎక్కువ క్రయవిక్రయాల జాబితాలో మొదటి స్థానంలో రంగారెడ్డి, ఆ తర్వాత మేడ్చల్ మల్కాజ్‌గిరీ, హైదరాబాద్ ఉన్నాయి. ప్రజలంతా తమ పెట్టుబడికి భూమికి మించిన మార్గం లేదనే అంచనాకు వచ్చినట్లుగా కనిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత స్థిరాస్తి రంగంలో స్తబ్దత ఏర్పడింది. 2019 తర్వాత ఒక్క సారిగా పరిస్థితి మారిపోయింది. స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు సాగాయి. రిజిస్ట్రేషన్ ఆదాయమే వేల కోట్లు వస్తూంటే..ఇక లావాదేవీలు ఏ స్థాయిలో జరిగి ఉంటాయో చెప్పాల్సిన పని లేదని నిపుణులు చెబుతున్నారు. లక్షల కోట్లలో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయని అంచనా వేస్తున్నారు. స్థూల ఆర్థిక వృద్ధిలో అపూర్వ ప్రగతి దిశగా అడుగులు వేస్తోన్న తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల శాఖకు కీలక స్థానం ఉంది. ఏటేటా రూ.4 వేల కోట్లకుపైగా రాబడినిస్తున్న ఈ శాఖ ప్రజల్లో దాదాపు ఏడాదికి రూ.లక్ష కోట్ల టర్నోవర్‌ను చేతులు మార్చేలా చూస్తోంది. ఓ వైపు రిజిస్ట్రేషన్ల ఆదాయం మాత్రమే కాదు.... ప్రభుత్వ భూముల విలువ పెరగడంతో పెద్ద ఎత్తున వాటిని అమ్మి ప్రభుత్వం నిధులు సమకూర్చు కుంటోంది. ఆర్థిక సమస్యలు తీర్చుకుంటోంది.

# గులాబీ గూటికి చీకోటి...

**హైదరాబాద్ :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన క్యాసినో వ్యవహారంలో ఈడీ విచారణ ఎదుర్కొం టున్న చికోటి ప్రవీణ్ పాలిటిక్స్‌లోకి రాబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన బీజేపీ లో చేరబోతున్నారంటూ కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో తన పొలిటికల్ ఎంట్రీపై చికోటి ప్రవీణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను హిందుత్వం గురించి మాట్లాడితే.. బీజేపీ లో చేరబోతున్నావా ? అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారని.., ఈడీ రైడ్లు చేయించి తనను బీజేపీలో చేర్చుకునేందుకు ఆ పార్టీ నేతలు ఒత్తిడి తీసుకువస్తున్నారంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. హిందుత్వం అనేది తన రక్తంలోనే ఉందని అన్నారు. ఒకవేళ పొలిటికల్ స్టాండ్ తీసుకోవాల్సి వస్తే.. బీజేపీలో చేరతానంటూ కీలక కామెంట్స్ చేశారు. “హిందుత్వం నా రక్తంలోనే ఉంది. హిందువుగానే పుట్టా. హిందువు గానే చస్తా. ఒకవేళ స్టాండ్ తీసుకోవాల్సిన అవసరం వస్తే.. బీజేపీ వైపు స్టాండ్ తీసుకుంటా” అంటూ వ్యాఖ్యనించారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బీజేపీలో చేరతానంటూ ఆయన చేసిన కామెంట్స్ పొలిటికల్ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే చికోటి ప్రవీణ్ కామెంట్లపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. క్యాసినో కేసు నుంచి తప్పించుకునేందుకే ఆయన బీజేపీ పాట పాడుతున్నారని కొందరు మండి పడుతున్నారు. ఆయన ఏ పార్టీలో చేరినా వచ్చే లాభమేం లేదని మరికొందరు సెటైర్లు వేస్తున్నారు.చికోటి ప్రవీణ్, ఆయన సన్నిహితుడు మాధవరెడ్డి టూర్ ఆపరేటర్లుగా వ్యవహరిస్తూ క్యాసినో వ్యాపారంలో ఉన్నారు. గోవా, నేపాల్ లాంటి ప్రాంతాల్లో క్యాసినో చట్టబద్ధం కావడంతో అక్కడ ఈ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. అక్కడికి తెలుగు రాష్ట్రాల్లోని కొంతమంది రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులను తీసుకెళ్లడం, వారితో జరిపిన లావాదేవీలపై ఈడీ విచారణ చేపట్టింది. గతేడాది తెలుగు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. చాలా మంది ప్రముఖులు వీరితో టచ్‌లో ఉన్నట్లు గుర్తించింది.ఫెమా నిబంధనలు ఉల్లంఘించి ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. ఈకేసులో ఇప్పటికే చికోటి ప్రవీణ్‌తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు, వారి సన్నిహితులు, వ్యాపారవేత్తలను ఈడీ విచారించింది. దాంతో పాటు చికోటి ప్రవీణ్ హైదరాబాద్ నగర శివారులోని తన ఫామ్‌హౌస్‌లో అరుదైన జంతువులను అక్రమంగా పెంచుతున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై అటవీ అధికారులు కేసులు సైతం నమోదు చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో గల శ్రీ అభయాంజనేయ స్వామి 20వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భక్త జన సమూహం లో కనుల పండువగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి శ్రీ అభయాంజనేయ స్వామి దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, ఆంజనేయస్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావం, స్నేహ భావాలు, శాంతి సామరస్యాలు పెంచుతాయన్నారు. గత



20 ఏళ్లుగా వైభవంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామనన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ చింతా కవిత రాధా రెడ్డి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్ ,కందుల కోటేశ్వరరావు , నాగేశ్వరరావు ,చిత్తలూరి ముత్తయ్య ,కందుల వెంకట నరసయ్య ,వనపర్తి భద్రయ్య ,పోలిశెట్టి రాము, గ్రామ పురోహితులు జొన్న బట్ల వెంకట నాగేంద్ర శాస్త్రి, దేవాలయ అర్చకులు ఉండ్రుగొండ శ్రీనివాసాచార్యులు ,ప్రవీణ్ ఆచార్యులు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు . కోదాడ పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**కడప**

రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఎనిమిదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాజంపేట పట్టణంలోలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో మహాసభల లోగోను ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ నాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ గత ఎనిమిది సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా రని తెలిపారు.అనంతరం రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా. పోలవరం నిర్మాణం. కడప ఉక్కు పరిశ్రమ. విశాఖ రైల్వే జోన్. దుగ్గరాజపట్నం పోర్ట్. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్. వైజాగ్–చెన్నై పారిశ్రామిక కారిడాల్. నిధుల లోటు భర్తీ. వెనుకబడిన జిల్లాలకు. ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కోసం రెవల్షనరీ విద్యార్థి సంఘం అనేక పోరాటాలు చేస్తూనే ఉంది.ఈ నేపథ్యంలో రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభలు ఈనెల 26, 27, 28 తేదీలలో మూడు రోజులపాటు ఒంగోలు పట్టణంలోని సిపిఐ భవన్ లో జరుగుతున్నాయి.కావున విద్యార్థిని విద్యార్థులు మరియు నిరుద్యోగులు యువత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బాలుడి మరణం బాధాకరం

## తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్**

అంబర్ పేట్ లో వీధి కుక్కల దాడి కేసు సుమోటో గా స్వీకరించిన హైకోర్టు, గురువారం కేసును విచారించింది. జీహెచ్ఎంసి అసలు ఎం చేస్తుందని ప్రశ్నించింది. మీ నిర్లక్ష్యం తో పసి బాలుడు చనిపోయాడని వ్యాఖ్యానించింది. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఎం చర్యలు తీసుకుంటున్నారని నిలదీసింది. తెలంగాణ చీఫ్ సెక్రటరీ, జీహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్, తెలంగాణ లీగల్ సేల్ అథారిటీ,అంబర్ పేట్ మున్సిపల్ అధికారికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. బాలుడు మృతి బాధాకరమని హైకోర్టు వ్యాఖ్యానించింది. బాలుడు మృతి కి నష్ట పరిహారం చెల్లింపు అంశాలను పరిగణలోకి తీసుకుంటామని వెల్లడించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ మార్చ్ 16 వాయిదా వేసింది.

## 6వాల్మీకులను ఎస్టీలోకి చేర్చాలి

**మదనపల్లె**

వాల్మీకి కులస్థుల రిజర్వేషన్ అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శ్యామూల్ ఆనంద్ కుమార్ కమిటీ ముందు తమ వాదనను వినిపించడం జరిగిందని మదనపల్లె వాల్మీకి సంఘం నాయకులు పేర్కొన్నారు. నేడు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన శ్యామూల్ ఆనంద్ కుమార్ కమిటీ సమావేశంలో తమ వాదన వినిపించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా వాల్మీకి కులస్థులను ఎస్టీ, ఎస్సీ జాబితాలో ఉండగా మన రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల్లో మాత్రం బిసిలుగా ఉన్నారని పేర్కొన్నారు. తమకు ఎలాంటి కుల వృత్తి లేదని, కేవలం అటవీ ఫల సాయం పై ఆధారపడి జీవిస్తున్నామని అన్నారు. కావున తమను తిరిగి ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు.

## గన్నవరం ఘటనను ఖండించిన టీడీపీ

**మదనపల్లె**

గన్నవరం టిడిపి కార్యాలయం పై జరిగిన దాడికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నమయ్య జిల్లా మదనపల్లే టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ హెచ్చరించారు. నేడు మదనపల్లె టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తులసి, శ్రీనివాసులు, సిద్ధప్ప, నీలకంఠ, విజయమ్మ, వెంకటేష్, రమణ, రఫీ, మధుబాబు, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ టిడిపి తరపున గెలిచి, వైసిపికి మద్దతు పలుకుతున్న వల్లభనేని వంశీ తల్లి వంటి టిడిపి పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఇటువంటి అనైతిక దాడులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు ప్రజాస్వామ్య వ్యతిరేకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో తాము సరైన విధంగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.

## లారీ అసోసియేషన్ నూతన కమిటీ

**మదనపల్లె**

రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లారీ, ఈచర్ డ్రైవర్లు, క్లీనర్ల సమస్యల పరిష్కారానికి మదనపల్లె డ్రైవర్ అండ్ క్లీనర్ అసోసియేషన్ కృషి చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ జింకా వెంకటాచలపతి పేర్కొన్నారు. నేడు మదనపల్లె పట్టణం పుంగనూరు రోడ్డు శ్రీకృష్ణ దేవరాయలు సర్కిల్ వద్ద డ్రైవర్లు, క్లీనర్ల సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. జింకా వెంకటాచలపతిని నూతన కమిటీ అధ్యక్షునిగా, వైస్ ప్రెసిడెంట్ గా ముగ్బల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను అధిగమించడానికి డ్రైవర్లు, క్లీనర్లు కలిసి అసోసియేషన్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో వైకాపాకు ఎదురు దెబ్బ

**శ్రీకాకుళం**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి కి ఎఏదురు దెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అబ్యర్ధిగానర్తు రామారావును వైకాపా ప్రకటించింది. అయన నామినేషన్ కుడా దాఖలు చేసారు. స్థానిక సంస్థల్లో స్పష్టమైన మెజార్టీ ఉండటంతో ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతుందని వైకాపా భావించింది. అయితే, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రకటనపై తూర్పుకాపులకు అన్యాయం జరిగిందని తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆరోపించింది.ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా ఇండిపెండేంట్ అభ్యర్దిని బరిలో దించింది. ఇండి పెండేంట్ అభ్యర్దిగా రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు అనెపు రామ కృష్ణ నామినేషన్ ధాఖలు చేయడంలో పోటీ అనివార్యమయింది

# ఆత్రేయపురం పూతరేకులకు గుర్తింపు

**కాకినాడ :**

ఆత్రేయపురం పూతరేకులు.. వీటిని చూసినా.. వీటి పేరు విన్నా.. వెంటనే నోట్లో నీళ్లూరుతాయి. ఇక కోనసీమ ప్రాంతం వారైతే.. వాటి గురించి చెబుతూ పొంగిపోతారు. అంత ఫేమస్ ఆత్రేయపురం పూతరేకులు. అలాంటి వాటికి తాజాగా అరుదైన గుర్తింపు దక్కబోతోంది. అవును.. భౌగోళిక గుర్తింపు పరిశీలనలో ఆత్రేయపురం పూతరేకులు కూడా ఉన్నాయి. ఒకవేళ భౌగోళిక గుర్తింపు దక్కితే.. ఆత్రేయపురం పూతరేకులకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరగనుంది. కోనసీమ పేరు మారుమోగనుంది.అద్భుతమైన రుచి.. మైమరిపించే మాధుర్యం ఆత్రేయపురం పూతరేకుల సొంతం. తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి చెందిన ఆత్రేయపురం పూతరేకులకు.. వాణిజ్య పరిశ్రమల శాఖ జారీ చేసే భౌగోళిక గుర్తింపు కోసం జరుగుతున్న ప్రయత్నాలు కొలిక్కివచ్చాయి. కోనసీమ జిల్లా ఆత్రేయపురానికి చెందిన సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం ప్రతినిధులు.. వైజాగ్ దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ సహకారంతో జీఐ గుర్తింపు కోసం చేసుకున్న దరఖాస్తుకు సంబంధించి పరిశీలనలు పూర్తయ్యాయి.వాణిజ్య పరిశ్రమల శాఖ ఫిబ్రవరి 13న విడుదల చేసిన జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్‌లో.. ఆత్రేయపురం పూతరేకుల గుర్తింపుపై ప్రకటన ఇచ్చారు. చెన్నై కేంద్రంగా ఉన్న జీఐ రిజిస్ట్రేషన్ కార్యాలయం.. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వస్తువులు, కళలు, ఆహార ఉత్పత్తుల గుర్తింపు కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించి.. ఆ తరువాత అభ్యంతరాల కోసం ప్రకటన జారీ చేస్తుంది. ఎవరి నుంచీ అభ్యంతరాలు రాకుంటే.. జీఐను నమోదు చేస్తుంది. ప్రస్తుతం పూతరేకుల గుర్తింపు అంశం ప్రకటన వరకు వచ్చింది. త్వరలో జీఐ సాధిస్తామని.. సహకార సంఘం ప్రతినిధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వంతో బీఎంఎస్ (బ్రిస్టల్ మేయర్స్ స్విబ్) అవగాహన ఒప్పందం

**హైదరాబాద్**




తెలంగాణ ప్రభుత్వంతో బీఎంఎస్ (బ్రిస్టల్ మేయర్స్ స్విబ్) సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సుమారు 800 కోట్ల రూపాయల తో హైదరాబాదులో కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. పరిశ్రమల శాఖ మంత్రి కే. తారక రామారావు సమక్షంలో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బిఎంఎస్ కేంద్రం డ్రగ్ డెవలప్మెంట్, ఐటి మరియు ఇన్నోవేషన్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహించనుంది. సుమారు 100 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనుంది. రానున్న మూడు సంవత్సరాలలో కంపెనీ సుమారు 1500 మంది ఉద్యోగులను నియమించుకోబోతున్నది.

మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధ టాప్ టెన్ ఫార్మస్యూటికల్ కంపెనీలలో బిఎంఎస్ ఒకటి. తెలంగాణ రాష్ట్రానికి వారిని ఆహ్వానిస్తున్నందుకు సంతోషంగా ఉన్నది. హైదరాబాద్ నగరం బయోటెక్నాలజీ, ఐటికి గొప్ప ఆకర్షనీయ గమ్యస్థానంగా ఉన్నది... బిఎంఎస్ కూడా ఈ రెండు రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

హైదరాబాద్ నగరం లో ఉన్న మానవ వనరుల నైపుణ్యం వారి కార్యకలాపాలకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన ప్రతిభాపాటవాలున్న యువకుల టాలెంట్ పూల్ అందుబాటులో ఉంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఐటీ మరియు టెక్నాలజీకిలో అద్భుతమైన ప్రతిభ ఉందని అన్నారు.

హైదరాబాద్ నగరం బయోటెక్నాలజీ లైఫ్ సైన్సెస్ రంగంలో బలంగా ఎదుగుతూ ఉన్నది. 2028 నాటికి రాష్ట్రంలోని లైఫ్ సైన్సెస్ ఈకో సిస్టం విలువను రెట్టింపు చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఈరోజు బిఎంఎస్ అవగాహన ఒప్పందం ఉన్నదని అన్నారు.

లైఫ్ సైన్సెస్ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ యువతకు ఈ సంస్థ ఏర్పాటు ఒక గొప్ప అవకాశం. ఈ ఎంవోయూ ద్వారా 1500 మందిని నియమించుకుంటామన్న బిఎంఎస్ కంపెనీ త్వరలోనే తమ లక్ష్యాన్ని చేరుకొని మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్న నమ్మకం ఉన్నదని అన్నారు.

# పీజీ వైద్యవిద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమం

**హైదరాబాద్ :**

పీజీ వైద్యవిద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగానే ఉన్నట్లు నిమ్స్ వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రీతికి వెంటిలేటర్‌పైనే నిమ్స్ వైద్యులు చికిత్స అందిజేస్తున్నారు. ఈరోజు ప్రీతి హెల్త్ బులిటెన్ ను విడుదల చేసే అవకాశం ఉంది. నిమ్స్ వైద్యురాలు పద్మజ నిన్న రాత్రి అన్ని టెస్ట్ రిపోర్ట్స్ పరిశీలించారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి లో శిక్షణలో ఉన్న ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులకు గురిచేశాడు. దీంతో ప్రీతి తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్(ఓటీ)లో విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. స్పృహలేని స్థితిలో ఉన్న ఆమెను వెంటనే అక్కడి నుంచి ఎమర్జెన్సీ వార్డులోకి తరలించి, అత్యవసర వైద్యం అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి కి తరలించారు. ఆమెను ఏఆర్‌సీయూ లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రీతి తీసుకున్న ఇంజెక్షన్‌లు ఆమె శరీరంలో ఉన్న అవయవాలపై తీవ్ర ప్రభావం చూపించాయని, వెంటిలేటర్‌పై వైద్యచికిత్స అందిస్తున్నామని, ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనస్థీషియా విభాగంలో పనిచేస్తున్న ప్రీతి అక్కడే ఆనస్థీషియా ఇంజెక్షన్లు తీసుకున్నట్టు ప్రాథమికంగా తెలుస్తోంది.కాగా మరోవైపు ప్రీతి ర్యాగింగ్ కేసు విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. ప్రీతిని వేధించిన సైఫ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సైఫ్‌ను పోలీసులు విచారించనున్నారు. సైఫ్ స్వస్థలం హనుమకొండ జిల్లా కాజీపేట. కాగా సైఫ్‌కు జూనియర్ డాక్టర్లు మద్దతుగా నిలుస్తున్నారు. ర్యాగింగ్ తప్పుడు ప్రచారం అని జూడాలు చెబుతున్నారు.

# కెసి కెనాల్ ను కాపాడుకునేందుకు అప్పర్ భద్రప్రాజెక్టును అడ్డుకుందాం..

**నంద్యాల**

కర్నూలు - కడప కాలువ ఆయకట్టును కాపాడుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టే ఎగువభద్ర ప్రాజెక్టును అడ్డుకుందామని, కరువు, వలసలకు నిలయమై అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమకు గుక్కెడు నీరు కూడా లేకుండా చేసేందుకు కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టును చేపట్టిందని, ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. అలాగే నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మాణం కోసం , అప్పర్ భద్ర ప్రాజెక్టును అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రమైన బండి ఆత్మకూరు శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి మాట్లాడుతూ చలో ఆదోనిని విజయవంతం చేయాలని, కర్నూలు - కడప కాలువ, హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, ఆర్ డి



ఎస్ ఆయకట్టుకు ఇప్పటికే సక్రమంగా సాగునీరు అందడం లేదని, ఈ రైతులపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ సామెతలా కర్ణాటక ప్రభుత్వం ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపడుతూ రాయలసీమను ఎడారిగా మార్చేందుకు చేస్తున్న కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకుని, కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని, సుప్రీంకోర్టును ఆశ్రాయించి అప్పర్ భద్ర అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఎం పి లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు ఇతర ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా అటు పార్లమెంట్ లో ఇటు అసెంబ్లీలో అప్పర్ భద్ర ప్రాజెక్టును అడ్డుకునేలా గళం విప్పాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి అప్పర్ భద్ర ప్రాజెక్టును అడ్డుకుందాం అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై చర్చ జరిపి కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని, అలాగే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై ఐ కానిక్ ( తీగల ) వంతెన వల్ల రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని, తీగల వంతెన బదులు బ్యారేజ్ కం వంతెన నిర్మిస్తే సంఘమేశ్వరం శ్రీశైలం బ్యాక్ వాటర్ లో సుమారు 70 టీఎంసీ నిల్వచేసి రాయలసీమ ప్రాజెక్టు లకు అందించి కరువు, వలసల నివారణకు ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వం లో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదిన ఆర్ డి ఎస్ నుండి 28 వ తేది ఆదోని వరకు మహా పాదయాత్ర, ఆదోనిలో 28 న ప్రజా ప్రదర్శనను విజయవంతం చేద్దామన్నారు. ఈ సమావేశంలో బండి ఆత్మకూరు గ్రామపెద్దలు అంకిరెడ్డి, నారాయణ, అశోక్ రెడ్డి, రామిరెడ్డి, జమాల్, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, బోయ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా ఏ. కోడూరు, పార్నపల్లె గ్రామాల్లో రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు చలో ఆదోనిని విజయవంతం చేయాలని ప్రచారం చేశారు.

# జూనియర్ వస్తే భుజం కాస్తా

**విజయవాడ:**



జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఆయనకు భుజం కాస్తామని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రకటించడం సంచలనంగా మారుతోంది. వైఎస్ఆర్‌సీపీలో ఉండి.. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఆయనకు భజం కాస్తామని చెప్పడం అంటే.. ప్రస్తుతం ఉన్న పార్టీపై పెద్దగా ఆసక్తిగా లేరని పరోక్షంగా చెప్పడమేనని అంటున్నారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన వల్లభనేని వంశీ పదే పదే ఎందుకు తెస్తున్నారన్న సందేహాలు కూడా వస్తున్నాయి. గతంలో జూనియర్ ఎన్టీఆర్‌తో వల్లభనేని వంశీ, కొడాలి నాని నిర్మాతలుగా సినిమాలు తీశారు.కానీ ఇప్పుడు ఆ సంబంధాలు ఉన్నాయా లేవా అన్నదానిపై స్పష్టత లేదు. ఈ మధ్య కాలంలో పరస్పరం ఎదురుపడినట్లుగా కూడా వార్తలు రాలేదు. దీంతో వల్లభనేని వంశీ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ అనుచరులు దాడి చేశారు. ఈ విషయాన్ని ఆయనే మీడియాతో కూడా చెప్పుకున్నారు. ఈ దాడికి కారణం ఏమిటన్నదానిపై తనపై నిందలు వేస్తున్నారని చెబుతున్నారు. అయితే టాపిక్‌ను సందర్భం లేకపోయినా జూనియర్ ఎన్టీఆర్ వద్దకు తీసుకెళ్లారు. అమిత్ షా జూనియర్ ఎన్టీఆర్ తో సమావేశం అయ్యారని.. కానీ చంద్రబాబుకు మాత్రం అపాయింట్ మెంట్ ఇవ్వలేదని వంశీ చెబుతున్నారు. అయితే ఇవన్నీ గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం కాదు.. కానీ ఉద్దేశపూర్కంగానే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావనను మీడియా ఇంటర్వ్యూల్లో తీసుకు వస్తున్నారు. ఇది కావాలనే చేస్తున్నారన్న అభిప్రాయం టీడీపీ వర్గీయుల్లో ఏర్పడుతోంది. జూనియర్ ఎన్టీఆర్ పూర్తి స్థాయిలో తన కెరీర్ మీదనే దృష్టి పెట్టారు. ఇప్పటికైతే ఆయన రాజకీయాలపై కనీస ఆసక్తి కూడా చూపించడం లేదు. పొరపాటున కూడా వివాదాస్పదం అయ్యే కామెంట్లు చేయడంలేదు. తప్పనిసరిగా స్పందించాల్సిన వచ్చినప్పుడు కూడా చాలా పొలైట్‌గా స్పందిస్తున్నారు. ఈ విషయంలో తనపై కొంత మంది విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. తన పని తాను చేసుకుంటున్నారు. ట్రిపుల్ ఆర్ సినిమాతో ఎన్టీఆర్ రేంజ్ ఇప్పుడు ఇంటర్నేషనల్ కు వెళ్లింది. ఆయనతో పని చేసేందుకు కొన్ని హాలీవుడ్ సంస్థలు కూడా ఆసక్తి చూపుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. తన కెరీర్‌లో ఉన్న స్థానానికి .. గ్లోబల్ స్టార్‌గా ఎదిగే అవకాశం వచ్చిన సమయంలో ఆయన రాజకీయాలపై ఆసక్తి చూపిస్తారని అభిమానులు కూడా అనుకోవడం లేదు. వంశీ, కొడాలి నాని .. జూనియర్ ఎన్టీఆర్ తో స్నేహాన్ని వాడుకుని టీడీపీని ఇబ్బంది పెట్టాలనుకుంటున్నారా ?గతంలో వంశీ, నాని జూనియర్ ఎన్టీఆర్‌కు సన్నిహితులన్నది అందరికీ తెలిసిన విషయం. అందుకే వారు మాట్లాడితే మీడియాలో ఎక్కువ ప్రయారిటీ ఇస్తారు. అయితే జూనియర్ ఎన్టీఆర్‌తో తమకు ఉన్న సాన్నిహిత్యాన్ని అడ్డం పెట్టుకుని ఆయన ప్రమేయం లేకుండా.. టీడీపీకి లింక్ పెట్టి ఇలాంటి కామెంట్లు చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. నిజంగా జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలనుకుంటే..తెలుగుదేశం పార్టీలో ఆయనకు ఎప్పుడూ ఉన్నతమైన స్థానం రెడీగా ఉంటుందని టీడీపీ క్యాడర్ గుర్తు చేస్తున్నారు. అయితే ఎన్టీఆర్ ఇబ్బంది పెట్టి అయినా తమ రాజకీయ ప్రయోజనాల కోసం తరచూ ఎన్టీఆర్ ప్రస్తావన తెస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వల్లభనేని వంశీ, కొడాలి నాని ఇద్దరూ జూనియర్ ఎన్టీఆర్ సిఫార్సుతోనే టీడీపీలో టిక్కెట్లు ఇప్పించుకుని ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ముందుగా కొడాలి నాని పార్టీ మారారు. చాలా కాలం పాటు టీడీపీకి విధేయంగానే ఉండి.. గత ఎన్నికల్లో టీడీపీ పరాజయం పాలైన తర్వాత వంశీ పార్టీ మారారు. అప్పట్నుంచి టీడీపీపై.. చంద్రబాబుపై ఆయన కుటుంబంపై దారుణ విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు టీడీపీ ఆఫీసుపైనా దాడి చేయించారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# బాధాతప్త హృదయంతో పార్టీని వీడుతున్నా

**ఎమ్మెల్యే స్వార్థ పూరిత కుట్రకు బలయ్యాను**

**బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,**

**కౌన్సిలర్ పదవికి భోగ శ్రావణి రాజీనామా**

**జగిత్యాల :**



బాధాతప్త హృదయం తోనే తాను బిఆర్ఎస్ పార్టీని వీడవలసి వస్తుందని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై తీవ్ర ఆరోపణలు చేసి గత నెల 25న మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్ భోగ శ్రావణి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, 37 వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసిన తనకు ప్రజల నుండి, వివిధ సంఘాల నుండి ఎంతో మద్దతు, భరోసా లభించిందన్నారు. పక్క రాష్ట్రాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా ఎంతో మంది ఎన్నారైలు తనకు నైతికంగా మద్దతు ఇచ్చారని, వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కవితక్క ఆహ్వానం మేరకు తాము బిఆర్ఎస్ పార్టీలో చేరామని, కెసిఆర్, కేటీఆర్ ల ఆశీర్వాదంతో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ కష్టపడి పని చేసి ప్రజల అభిమానాన్ని, సంపాదించానన్నారు. మూడు సంవత్సరాల పాటు జగిత్యాల పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని శ్రావణి తెలిపారు. పార్టీని నమ్ముకుని క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పలు ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించామని తెలిపారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన తన భర్త కరోనాతో ఆసుపత్రి పాలయ్యారని గుర్తుచేశారు. అయితే స్థానిక ఎమ్మెల్యే స్వార్థపూరిత కుట్రకు ఒక బీసీ బిడ్డ, బహుజన మహిళ బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల కన్నా ఆత్మాభిమానమే ముఖ్యమని భావించి తాను మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశానే తప్పా పార్టీకి రాజీనామా చేయలేదన్నారు. అయితే తాను నమ్మిన పార్టీ నుండి తనకు ఎలాంటి ఓదార్పు గాని, భరోసాగాని లభించలేదనే ఆవేదనతో తాను బాధాతప్త హృదయంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. తాను బీఫామ్ ఇవ్వడం వల్లే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యిందంటూ ఎమ్మెల్యే మాట్లాడడాన్ని భోగ శ్రావణి తప్పు పట్టారు. తాను ప్రజల ఆశీర్వాదంతో మాత్రమే మున్సిపల్ చైర్పర్సన్ అయ్యానని తెలిపారు. పార్టీ ద్వారా సంక్రమించిన 37 వ వార్డు కౌన్సిలర్ పదవి తోపాటు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నానని తెలిపారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని, పార్టీలో ఉన్న కవితక్క మనుషులను కుట్రపూరితంగా పార్టీకి దూరం చేయాలని అనుకుంటున్న ఎమ్మెల్యే విజయం సాధించారని, అనుకున్నది సాధించిన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితక్కలపై తనకు అభిమానం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ఇంతకాలం తనకు సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ కి, కౌన్సిలర్ల కి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ పదవికి అర్ధాంతరంగా రాజీనామా చేయడం పట్ల 37 వ వార్డు ప్రజలు తనను క్షమించాలని... మీ బిడ్డ అణిచివేతకు గురై ఆత్మాభిమానంతో రాజీనామా చేసిందే తప్పా.... ఎప్పటికి ప్రజల వెంటే తాను ఉంటానని ప్రజా సమస్యల కోసం ముందుండి పోరాడతానని భోగ శ్రావణి తెలిపారు. చైర్పర్సన్ పదవికి రాజీనామా చేసిన అనంతరం ఎమ్మెల్యే అనుచరుల నుండి తనకు బెదిరింపు కాల్స్ మెసేజ్ లు వస్తున్నాయని, తన మద్దతుదారులను కూడా బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తన కుటుంబాన్ని అవమానపరిచే విధంగా ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మంచివి కావని తెలిపారు. ఎమ్మెల్యే వల్ల వేధింపులకు గురైంది తాను మాత్రమే కాదని తనతో పాటు ఇంకా ఎంతో మంది ప్రజాప్రతినిధులు వేధింపులకు గురవుతూ పార్టీలోనే ఉన్నారని, కనీసం వారికైనా తగిన భరోసా కల్పించాలని పార్టీ అధినాయకత్వానికి భోగ శ్రావణి విజ్ఞప్తి చేశారు.

# కొత్తకోట దంపతుల దారెటు...

**మహబూబ్ నగర్ :**

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట దయాకర్‌రెడ్డి, సీతా దయాకర్‌రెడ్డి. ప్రస్తుతం ఈ దంపతుల ఫొటోలతో వేసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అసమర్దుల, అవినీతి పరుల చేతిలో బందీ అయిన మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాల సంకెళ్లు తెంచాలని ఆ పోస్టర్లలో రాశారు. పూర్వవైభవం తెచ్చేందుకు మళ్లీ మీరు రావాలి అని రెండు సెగ్మెంట్లలో పోస్టర్లను అంటించారు. ఈ పోస్టర్ల వెనుక మాజీ ఎమ్మెల్యే పాత్ర ఉందా? వాళ్ల ప్రమేయం లేకుండా వీటిని వేసే ధైర్యం ఎవరికి ఉంది? రాజకీయ ఉనికి కోసమే ఈ ఎత్తుగడ వేశారా? కొత్తకోట దంపతుల లక్ష్యం ఏంటి? అని అధికారపార్టీ వర్గాలు ఆరా తీస్తున్నాయట. మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి శిబిరాల్లోనూ ఇదే హాట్ టాపిక్. 2009 ఎన్నికల్లో దేవరకద్ర నుంచి సీతా దయాకర్‌రెడ్డి, మక్తల్ నుంచి దయాకర్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచారు. 2014 ఎన్నికల్లో ఇద్దరూ ఓడిపోయారు. అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోక పోవడంతో ఉనికి కోల్పోయారనేది రాజకీయవర్గాల అభిప్రాయం. రెండు నియోజకవర్గాల్లోని కొత్తకోట దంపతులు అనుచరులు గులాబీ పార్టీలో ఎప్పుడో సర్దుకున్నారు. అయినా మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చి.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని చూస్తున్నారు ఈ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు. కాంగ్రెస్, బీజేపీలతోపాటు అధికార పార్టీల నుంచి ఆహ్వానాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. వాళ్లు గురిపెట్టిన మూడు పార్టీల్లోనూ మక్తల్, దేవరకద్ర టికెట్లు ఖాళీగా లేవు. దాంతో కొత్తకోట దంపతులే ఆ ప్రచారం చేసుకున్నారా అనే విమర్శలు ఉన్నాయి. టీడీపీ నుంచి అయితే బయటకొచ్చేశారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలనేది పెద్ద ప్రశ్న.ఈ ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో.. జనాల్లో తమ గురించి చర్చ జరగాలని.. అటెన్షన్ రావాలని అనుకున్నారో ఏమో.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై పోస్టర్ల యుద్ధం మొదలు<sup></sup>ఎట్టారని రెండు నియోజకవర్గాల్లోనూ చర్చ నడుస్తోంది. గులాబీ కండువా కప్పుకోవాలని దంపతులు అనుకున్నా.. స్థానిక నేతల నుంచి వ్యతిరేకత రావడంతో బ్రేక్ పడినట్టు చెబుతున్నారు. అందుకే ఎమ్మెల్యేలు లక్ష్యంగా పోస్టర్లు వేసి ఉంటారని అధికారపార్టీ నేతలు సందేహిస్తున్నారట. కొత్తకోట దంపతుల సమయంలోనే రెండు నియోజకవర్గాలకు చీకటి రోజులు అని ఎదురుదాడి మొదలుపెట్టారు. ఉనికి కోసం చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని.. వాళ్లను జనాలు పట్టించుకునే పరిస్థితి లేదని మండిపడుతున్నారు గులాబీ నాయకులు. మొత్తానికి ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ పోస్టర్ల యుద్ధం రెండు నియోజకవర్గాల్లో చర్చగా మారిపోయింది.

# కరెంట్ బిల్లు పేరిట సైబర్ మోసం

**హైదరాబాద్ :**

రోజు రోజుకు సైబర్ నేరగాళ్లు కొత్తతరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఒక దానిపై ప్రజలు తెలుసుకునే లోపే మరొక సైబర్ నేరానికి తెర లేపుతున్నారు. ఈకాలంలో ఆన్‌లైన్ పేమెంట్లు, షాపింగ్ పెరిగుతుండటంతో.. మోసాలు కూడా అదే రేంజ్‌లో పెరుగుతున్నాయి. దీంతో..ఇక సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. ఎక్కడా లేని విధంగా.. ఎవరూ ఊహించని రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఇక జనాలను మోసం చేయడానికి సైబర్ మోసగాళ్లు ఎలాంటి మార్గం వదలిపెట్టడం లేదు. అయితే దీనిపై పోలీసులు సైబర్ నేరాల గురించి ఎంత అవగాహన కల్పించినా సరే.. ఏదో రకమైన మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసులు ఒకరకమైన నేరాల గురించి అవగాహన కల్పించేలోపే మరో రకమైన మోసాలకు వెలుగులోకి వస్తున్నారు. కాగా.. నిన్నటి వరకు ఓటీపీ స్కామ్ గురించి తెలుసుకున్నాం. కొద్దిరోజుల క్రితం డెలివరీ బాయ్ రూపంలో కేటుగాళ్లు ఎలా మోసాలకు పాల్పడుతున్నారో చూశాం. ఇక తాజాగా మరో రకమైన మోసం వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు కరెంట్ బిల్లు పేరు చెప్పి అకౌంట్ ఖాళీ చేశారు సైబర్ కేటుగాళ్లు. ఈఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది.కామారెడ్డి జిల్లాలో దేవునిపల్లి కి చెందిన రాజేశ్వర్ కు సైబర్ కేటుగాళ్ల ఫోన్ చేశాడు. కాల్ లిఫ్ట్ చేసిన రాజేశ్వర్ కు 3 మూడు నెలల నుంచి కరెంటు బిల్లు పెండింగ్ ఉందంటూ బాధితునికి ఫోన్ లో మాట్లాడాడు. విద్యుత్ కనెక్షన్ బిల్లు సవరణ కాలేదని సైబర్ కేటుగాళ్లు రాజేశ్వర్ కు బెదిరించాడు. మీకు ఒక లింక్ పంపిస్తాము దాన్ని క్లిక్ చేయాలని సూచించారు. బాధితుడు నిజంగానే కరెంట్ బిల్లు కట్టలేదా? ఇంకా ప్రశ్నించికుంటున్న సమయంలోనే బాధితుడు రాజేశ్వర్‌కు కేటుగాళ్లు సెల్ ఫోన్ కు లింకు పంపించారు. దీంతో రాజేశ్వర్ ఆ లింక్ ను ఓపెన్ చేశాడు అంతే క్షణంలోనే రాజేశ్వర్ ఖాతాలో నుంచి రూ. 49 వేలు కట్ అయ్యాయి. కంగుతిన్న బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నగదుపై ఫ్రీజింగ్ విధించినట్లు తెలిపారు. ఇది మరో తరహా కొత్తరకం మోసమని పేర్కొ?న్నారు. సాధారణంగా కరెంట్ బిల్లు కట్టకపోతే విద్యుత్ సిబ్బంది ఫోన్ చేసి బిల్లు కట్టమని అడగరని స్పష్టం చేశారు. వారు డైరెక్ట్ గా ఇంటికే వచ్చి అడగడమో, లేదంటే స్థానిక లైన్‌మెన్ వచ్చి బిల్ల కట్టమని అడగడం చేస్తాడని తెలిపారు. అలా కాకుండా కరెంట్ బిల్లు కట్టమని ఒకవేశ ఎవరైనా ఫోన్ చేశారంటే అది ఖచ్చితంగా మోసగాళ్లే అయ్యి ఉంటారని తెలిపారు. ఈవిషయం తెలియకపోతే సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవడం పక్కా అంటున్న పోలీసులు.

# 190 రూపాయిలకే నెట్

**విజయవాడ :**

బోర్డు మీటింగ్ లో 15 అంశాలపై కూలంకషంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు ఏపీఎస్ఎఫ్ఎల్ ఛైర్మన్ పి.గౌతమ్ రెడ్డి. ఎపీఎస్ఎఫ్ఎల్ విస్తరణ కోసం అవసరమైన సాంకేతిక పరికరాల కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్రంలో కొత్తగా మరో 24వేల కి.మీ ఎపీ ఎస్ ఎఫ్ఎల్ కేబుల్ వేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట వ్యాప్తంగా టిడ్కో, జగనన్న కాలనీల్లో ఏపీ ఫైబర్ కనెక్షన్లు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించిన ఆయన తెలిపారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలకు ప్రైవేట్ నెట్ వర్కులు కనెక్షన్లు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా రూ. 190కే ఇంటర్నెట్ అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు గౌతమ్ రెడ్డి. అవసరమైన చోట్ల వినియోగదారులకు డబుల్ బాక్సులు ఇస్తామని, ఇప్పటికే ఇచ్చిన బాక్సులు రిపేర్ కోసం విజయవాడ, విశాఖ, తిరుపతి సహా పలు ప్రాంతాల్లో సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏపీఎస్ఎఫ్ఎల్ వార్షిక జనరల్ బాడీ మీటింగును మార్చి నెలాఖరుకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బీఎస్ఎన్ఎల్ ప్రాజెక్టు నుంచి రావాల్సిన వెయ్యి కోట్లల్లో రూ. 500కోట్లు వచ్చాయని, కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన రూ. 500 కోట్లను తెప్పించుకునేందుకు చర్యలు తీసుకో వాలని నిర్ణయించారు. అంతేకాకుండా.. 'రాష్ట్రవ్యాప్తంగా ఎపీఎస్ఎఫ్ఎల్ ఏర్పాటు చేసిన సీసీటీవీలను హోం శాఖకు అప్పగించాలన్న ప్రతిపాదనను ప్రస్తుతానికి పక్కన పెట్టాం. ప్రభుత్వ కార్యాలయాలు నుంచి ఎపీఎస్ఎఫ్ఎల్ కు రూ. 120 కోట్లు రావాల్సి ఉంది. వాటి వసూలుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయం. ఏపీఎస్ఎఫ్ఎల్ కనెక్షన్లకు రేట్లు పెంచే ప్రశ్నే లేదు. ఎవరైనా బ్రాడ్ కాస్టర్లు టారిఫ్ రేట్లు పెంచేందుకు చూస్తే సహాయ నిరాకరణ చేయాలని నిర్ణయం. ఇతరులు కూడా కనెక్షన్ రేట్లు పెంచవద్దని కోరుతున్నా. సినిమాల కోసం త్వరలో ఎపీఎస్ఎఫ్ఎల్ యాప్ ను తయారు చేసి అందుబాటులోకి తెస్తాం. కొత్త సినిమా రిలీజై సినిమా థియేటర్లో ప్రదర్శించిన సమయంలోనే ఏపీఎస్ఎఫ్ఎల్ ఓటీటీలో ప్రదర్శించే?దుకు చర్యలు తీసుకుం టున్నాం. ఏపీఎస్ఎఫ్ఎల్ కు రూ. 50 లక్షల కొత్త బాక్సులు మాకు అవసరమై ఉంది. సీఎం టు సిటిజన్ పద్దతుల్లో కష్టమర్లు ఇబ్బందులు పడకుండా కనెక్షన్లు ఇస్తాం. కొత్త బాక్సులకు సరఫరా కోసం తయారు చేసే కొత్త సంస్థలను ఆహ్వానిస్తున్నాం.కొత్త కంపెనీల ద్వారా బాక్సులు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.' అని ఆయన పేర్కొన్నారు.

# 8 కోట్ల బంగారం పట్టివేత


**హైదరాబాద్ :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం?లో భారీగా బంగారం పట్టుబడింది. అధికారులు ఎంత నిఘా ఏర్పాటు చేసినప్పటికీ గోల్డ్ స్మగ్లింగ్ ఆగడంలేదు. నిత్యం బంగారం అక్రమరవాణా కొనసాగుతూనే ఉంది. అలా తరలిస్తున్న బంగారాన్ని దాదాపు అధికారులు పట్టుకుంటూనే ఉన్నారు. వివిధ దేశాల నుంచి కొందరు ప్రయాణికులు పెద్దమొత్తంలో బంగారాన్ని తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ విఫల మవుతున్నారు. బంగారాన్ని తీసుకు వచ్చేందుకు ప్రయాణికులు అనేక మార్గాలను ఎంచుకుంటున్నారు. బంగారాన్ని పేస్ట్ రూపంలో, షూ, లగేజ్ బ్యాగ్, కొందరు ఏకంగా కడుపులో బంగారాన్ని దాచుకుని కస్టమ్స్ అధికారులకు చిక్కకుండా వెళ్లేందుకు యత్నించారు. కాగా వీరి ప్రయత్నాలను కస్టమ్స్ అధికారులు తిప్పికొడుతున్నారు. తాజాగా శంషాబాద్ విమానాశ్రయంలో రూ.8కోట్లు విలువ చేసే 14.4కేజీల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. సూడన్ నుంచి షార్జా వెళ్లే 23 మంది ప్రయాణికుల నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ 23 మంది ప్రయాణికులు తమ లగేజ్‌లతో పాటు వారు ధరించిన బూట్లలో బంగారాన్ని తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారి పై అనుమానం కలగడం తో వారిని క్షుణ్ణంగా పరిశీలించారు కస్టమ్స్ అధికారులు. ఏమాత్రం అనుమానం రాకుండా బంగారాన్ని షూ, పాదాల కింద, బట్టల మధ్య లో దాచి తరలించే యత్నం చేశారు ఆ కిలాడీ లేడీస్. పట్టుకున్న బంగారం విలువ దాదాపు రూ.8 కోట్లు ఉంటుందని అంచనా. ప్రధానంగా నలుగురు ప్రయాణికులను అరెస్ట్ చేసిన కస్టమ్స్ అధికారులు.. బంగారాన్ని ఎక్కడికి చేరవేస్తున్నారనే దానిపై దర్యాప్తు చేపట్టారు.

# పెంపుడు కుక్కలకు ఐడీ కార్డులు

**హైదరాబాద్ :**

ఇటీవలే నాలుగేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేయడం, అతడు చనిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గ్రేటర్ తో పాటు మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్, పట్టాభివృద్ధి శాఖ కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన డైరెక్టర్ సత్యనారాయణ, జీహెచ్ఎంసీ జోనల్ కమిషన్రలు, వెటర్నరీ విభాగం అధికారులతో కలిసి అర్వింద్ కుమార్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోజీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం ఐదున్నర లక్షల వీధి కుక్కలు ఉన్నాయని, గతంలో 8 లక్షల 50 వేలు ఉండేవని స్టెరిలైజేషన్ ఆపరేషన్స్ నిర్వహించడం వల్ల వాటి సంఖ్య ఐదు లక్షల 50 వేలకు తగ్గిందని అర్వింద్ కుమార్ తెలిపారు. అలాగే వాటికి వెంటనే ఏబీసీ స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఆయా కాలనీల్లో కొన్ని నీటి నిల్వ సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాళ్లు, చికెన్, మటన్ సెంటర్లు వ్యర్థాలను వీధుల్లో వేయకుండా కట్టడి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నగరంలో కుక్కల సంఖ్యను




నిరోధించడానికి తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పెంపుడు కుక్కలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అర్వింద్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు సంబధించిన కరపత్రాలు, హోర్డింగులు సిద్ధం చేయాలని సూచించారు. నగర, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న స్లమ్ డెవలప్ మెంట్ ఫెడరేషన్స్, టౌన్ డెవలప్ మెంట్, రెసిడెంట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్స్ సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని తర మున్సిపాలిటీల్లో మెప్మా స్వయం సహాయక బృందంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పెంపుడు జంతువుల నమోదుకు ప్రత్యేక మొబైల్ యాప్ ను సిద్ధం చేయాలని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ సూచించారు. ఇందుకు సంబంధించిన "మై జీహెచ్ఎంసీ"యాప్, 040 21111111 ద్వారా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. అలాగే నగరంలో ఉన్న వీధి కుక్కల సంఖ్యను గుర్తించడానికి త్వరలో మొబైల్ యాప్ ను కూడా రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆ యాప్ లో సంబంధిత యజమానులు నమోదు చేసుకోవాలని, తద్వారా గుర్తింపు కార్డును మంజూరు చేస్తామని చెప్పారు. ఎక్కువగా కేసులు నమోదు అవుతున్న ప్రాంతాల్లో వెటర్నరీ బృందాలను తరలించి కుక్కలను కట్టడి చేయడానికి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతంలో కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మొన్న అంబర్ పేటలో జరిగినట్లుగా మరెక్కడా జరగకుండా చూడాలని చెప్పారు. అత్యంత బాధాకరమైన ఆ వార్త అందరినీ కలిచి వేస్తుందని.. మనం ఇప్పుడు తీసుకునే జాగ్రత్తలే అలాంటి సమస్యలను తొలగిస్తాయని వివరించారు

# గురువులే మార్గదర్శకులు

**చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర**

**- శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో**

**స్టూడెంట్ కౌన్సిల్ ప్రారంభోత్సవం**

**తిరుపతి,**




జీవితంలో ఉన్నతస్థాయికి చేరడానికి గురువులను మార్గదర్శకులుగా భావించాలని టీటీడీ చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర కోరారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో 2022–23 విద్యాసంవత్సరానికి గాను స్టూడెంట్ కౌన్సిల్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఏవో మాట్లాడుతూ, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి లోపాలు సరిదిద్ది సమాజానికి పరిచయం చేసేవారు గురువులన్నారు. అధ్యాపకులు చెప్పిన విషయాలను చక్కగా విని జీవితాన్ని సరిదిద్దుకోవాలని కోరారు. భగవద్గీత ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. సహజ లక్షణాలైన ఆకలి, భయం, నిద్ర, కోరికలను నియంత్రించుకుని, మనిషి అభద్రతాభావాన్ని విడనాడాలని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన డిఈవో డా.ఎం.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ కళాశాల నాక్ ఎప్లస్ గ్రేడ్ సాధించి దేశంలోనే ఉత్తమ కళాశాలగా గుర్తింపు పొందిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపల్ డా.కె.మహదేవమ్మ మాట్లాడుతూ, ఎస్వీ యూనివర్సిటీ మార్కుల మెరిట్ ఆధారంగా విద్యార్థి సంఘ సభ్యులను ఎంపిక చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినులందరూ క్రమశిక్షణతో నడుచుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థినులందరూ కళాశాలలోని ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్‌లో తమకిష్టమైన వాటిలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఆన్‌లైన్ అడ్మిషన్ల ద్వారా 606 మంది విద్యార్థినులు ప్రవేశం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇన్‌చార్జి డా. భువనేశ్వరిదేవి, విశ్రాంత తెలుగు విభాగాధిపతి డా. ప్రేమావతి, ఐఐసి కో ఆర్డినేటర్ డా.ఉమారాణి, వార్డెన్ డా.విద్యుల్లత ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అటవీ ఉత్పత్తులకు ఎఫ్ఎస్సీ లోగో

**హైదరాబాద్:**

అడవుల నిర్వహణ, అభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు తెలంగాణ అటవీ, అభివృద్ధి సంస్థకు ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ సర్టిఫికేట్ (జర్మనీ) దక్కింది. సేంద్రీయ పద్ధతిలో యుకలిప్టస్, వెదురు, టేకు, జీడి మామిడి లాంటి అటవీ ఉత్పత్తు (ముడిసరకు) ల నుంచి తయారు అయ్యే వస్తువులకు ఐదు సంవత్సరాల పాటు తన లోగోను ఉపయోగించుకునేందుకు ఎఫ్టిసీకి ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ అనుమతినిచ్చింది. ఈ సందర్భంగా అరణ్య భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అటవీ అధికారులు, సిబ్బందిని అభినందించి, శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 75 వేల ఎకరాల్లో యుకలిప్టస్, వెదురు, టేకు, జీడి మామిడి చెట్లను అత్యున్నత ప్రమాణాలతో సాగు చేస్తూ పంట పండిస్తున్నామని అయితే, కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి అటవీ డివిజన్లలో సుమారు 45 వేల ఎకరాల్లో సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్న పంటకు ఈ గుర్తింపు దక్కిందని అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు మంత్రికి వివరించారు. దీని వల్ల అంతర్జాతీయంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ది సంస్థ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని, ఐకియా లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్లకు ఎఫ్ఎస్సీ ధృవీకరించిన కలపను విక్రయించే అవకాశం దక్కిందని వెల్లడించారు. 5 సంవత్సరాలలో రూ. 10 కోట్ల అదనపు ప్రయోజనం కలగనుందని, కంపోజిట్ వుడ్ పేపర్, ప్యాకింగ్ పరిశ్రమల కోసం ప్రాసెస్ చేసిన ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు. అడవుల సంరక్షణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు

# ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' నుంచి మొదటి పాట విడుదల

## ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే పాట 'కనుల చాటు మేఘమా'

వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. ఈ చిత్రానికి టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు. అతికొద్ది కాలంలోనే రచయితగా, దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. 'కళ్యాణ వైభోగమే' చిత్రంతో వెండితెరపై మ్యాజిక్ చేసిన హిట్ జోడి నాగశౌర్య, మాళవిక నాయర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' వంటి మ్యాజికల్ ఫిలిమ్స్ తర్వాత శ్రీనివాస్ అవసరాల-నాగశౌర్య కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని అంచనాలను రెట్టింపు చేసింది. మార్చి 17న ఈ చిత్రం థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. కళ్యాణి మాలిక్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'కనుల చాటు మేఘమా' అంటూ సాగే మొదటి పాటను తాజాగా మేకర్స్ విడుదల చేశారు.

అందమైన మెలోడీలను స్వరపరచడంలో కళ్యాణి మాలిక్ ది అందెవేసిన చేయి. ఇక అది శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహించిన చిత్రమైతే ఆయన సంగీతం మరింత మాయ చేస్తుంది. అందుకే శ్రీనివాస్ అవసరాల చిత్రాలకు కళ్యాణి మాలిక్ స్వరపరిచే పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తారు. వీరి కలయికలో ముచ్చటగా మూడో సినిమాగా వస్తున్న 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' నుంచి 'కనుల చాటు మేఘమా' అంటూ సాగే మొదటి పాట లిరికల్ వీడియోను గురువారం ఉదయం విడుదల చేశారు. కళ్యాణి మాలిక్ మరోసారి తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశారు. మేఘాల్లో తేలిపోతున్నామనే భావన కలిగించే అంత హాయిగా, ఆహ్లాదకరంగా ఈ పాట సాగుతోంది. ప్రముఖ సినీ రచయిత లక్ష్మీ భూపాల ఈ పాటకు సాహిత్యం అందించడం విశేషం. "కనుల చాటు మేఘమా.. కాస్త ఆగుమా. వెనుక రాని నీడతో.. రాయబారమా" అంటూ ఆయన పాటను ఎంతో అందంగా ప్రారంభించారు. ఆయన కలం నుంచి జాలు వారిన అక్షరాలు ఎంతో అర్థవంతంగా, ఆకట్టుకునేలా ఉన్నాయి. "నువ్వు లేని చోట దారి ఆగిందని.. కాలమాగిపోయి నిన్ను వెతికిందని" అంటూ ఇలా పాటలోని ప్రతి వాక్యం మనసుని హత్తుకునేలా ఉంది. ఈ అందమైన పాటను గాయకుడు ఆభాస్ జోషి అంతే అందంగా ఆలపించారు. ఆయన మధుర స్వరం పాటను మరోస్థాయికి తీసుకెళ్ళింది. కళ్యాణి మాలిక్ సంగీతం, లక్ష్మీ భూపాల సాహిత్యం, ఆభాస్ జోషి గాత్రం మూడూ అద్భుతంగా కుదిరి 'కనుల చాటు మేఘమా'ను మధురమైన పాటగా మలిచాయి. లిరికల్ వీడియో చూస్తుంటే ఓ పెళ్లి వేడుకలో కథానాయికను చూస్తూ కథానాయకుడు ఆమెతో గడిపిన క్షణాలను, ఆమె మిగిల్చిన జ్ఞాపకాలను తలచుకుంటూ పాడుతున్నట్లుగా ఉంది. వీడియోలో ప్రతి ఫ్రేమ్ హరివిల్లును తలపిస్తోంది. ఈ పాటకు రఘు మాస్టర్ కొరియోగ్రాఫర్ గా వ్యవహరించారు.

ఈ పాట రచయిత లక్ష్మీ భూపాల్ మాట్లాడుతూ..'ఒకప్పుడు నాకు నచ్చిన కాంబినేషన్ వంశీ, ఇళయరాజా.. ఇప్పుడు ఈ జనరేషన్ లో అలాంటి కాంబినేషన్ శ్రీనివాస్ అవసరాల, కల్యాణి మాలిక్.. వాళ్లిద్దరి కలయికతో వచ్చే సినిమాల్లో పాటలకి ప్రత్యేకత ఉంటుంది.. అందమైన మెలోడీ ఉంటుంది.. ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి సినిమాలో వారి కాంబినేషన్ లో చాలా చక్కటి మెలోడీ ట్యూన్ కి పాట రాసే అవకాశం నాకు రావడం నిజంగా అదృష్టం.. " కనులచాటు మేఘమా" అంటూ సాగే సాహిత్యం అద్భుతంగా కుదిరింది... అతిశయోక్తిలా అనిపించినా నా పాటకు నేనే ఫ్యాన్ అయిన సందర్భం ఇది... ఆభాస్ జోషి ప్రాణం పెట్టేశాడు తన తియ్యని గొంతులో... చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో ఇది ఖచ్చితంగా గుర్తుండిపోయే పాట అవుతుందని నమ్ముతున్నాను ..' అన్నారు.




'కనుల చాటు మేఘమా' పాట విడుదల సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ.. "జ్యో అచ్యుతానంద తర్వాత నేను ఈ కథ అనుకుంటున్నప్పుడు కళ్యాణ్ గారికి ఇంకా చెప్పలేదు. కథలో ఈ పాట తాలూకు సందర్భం వచ్చినప్పుడు ఇది 'ఏం సందేహం లేదు', 'ఒక లాలన' పాటల స్థాయిలో ఉండాలి అనిపించి వెంటనే కళ్యాణ్ గారికి ఫోన్ చేసి.. "మనం ఒక లవ్ స్టోరీ చేస్తున్నాం అండీ.. అందులో నాకు చాలా ఇష్టమైన సందర్భం ఒకటి వచ్చింది. దానికి ఒక మంచి పాట కావాలి." అన్నాను. కళ్యాణ్ గారు ఒక అద్భుతమైన మెలోడీని స్వరపరిచారు. లక్ష్మీ భూపాల గారు 'కనుల చాటు మేఘమా.. కాస్త ఆగుమా. వెనుక రాని నీడతో.. రాయబారమా' అంటూ సోల్ ఫుల్ లిరిక్స్ అందించారు. గతంలో నేను సోషల్ మీడియాలో ఆభాస్ జోషి పాటలు విని ఇలాంటి గొంతు మన సినిమాలో ఉంటే బాగుంటుంది అనుకున్నాను. ఇంత మంచి పాటను ఎవరి చేత పాడించాలి అనుకున్నప్పుడు.. ఆభాస్ జోషి గుర్తొచ్చి కళ్యాణ్ గారికి చెప్పాను. ఆయనకు కూడా ఆభాస్ జోషి గాత్రం ఎంతగానో నచ్చింది. సాంగ్ రికార్డింగ్ అయ్యాక కళ్యాణ్ గారు నాకు ఫోన్ చేసి.. ఇంతమంచి గొంతుని నాకు పరిచయం చేసినందుకు చాలా థాంక్స్, ఆభాస్ జోషి పాడుతుంటే ఈ పాటకు రెండు చరణాలు కాకుండా యాభై చరణాలు ఉంటే బాగుండు అనిపించి అన్నారు. అప్పుడు నేను షూటింగ్ లో ఉన్నాను. షూటింగ్ అవ్వగానే వెంటనే వెళ్లి పాట విన్నాను. ఈ పాట చాలా తృప్తిని, చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి పాటలు చాలా అరుదుగా వస్తాయి. ఇంత అద్భుతమైన పాటని స్వరపరిచిన కళ్యాణ్ గారికి, లిరిక్స్ రాసిన లక్ష్మీ భూపాల గారికి ధన్యవాదాలు. ఆభాస్ జోషిని సింగర్ గా తెలుగులో పరిచయం చేయడం గర్వంగా ఉంది" అన్నారు.

సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మాట్లాడుతూ.. "ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి నాకు అత్యంత ఇష్టమైన సినిమా, అత్యంత మంచి సినిమా. ఇందులోని 'కనుల చాటు మేఘమా' అనే పాట నాకు ఎంతో ఇష్టమైనది. శ్రీనివాస్ గారు ఈ పాట సందర్భాన్ని వివరించినప్పుడు 'లగ్ జా గలే' అనే అద్భుతమైన పాటను రిఫరెన్స్ గా తీసుకోమని చెప్పారు. అంత గొప్ప పాట స్థాయిని అందుకోవడానికి నా శక్తి మేరకు ప్రయత్నించాను. ఈ పాట ఇచ్చిన తృప్తి నా 20 ఏళ్ల సినీ జీవితంలో ఏ పాట ఇవ్వలేదు. ఈ పాట చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుందని నేను నమ్ముతున్నాను. లక్ష్మీ భూపాల గారు అద్భుతమైన లిరిక్స్ అందించారు. ఈ పాట విన్నాక లక్ష్మీ భూపాల గారితో నేనొక మాట అన్నాను. మీరు, ఈ పాట పాడిన ఆభాస్ జోషి జాతీయ అవార్డు అందుకుంటారనే నమ్మకం ఉందని చెప్పాను. ఆభాస్ జోషి పేరుని శ్రీనివాస్ గారు సూచించారు. ఆయన గొంతు వినగానే నా మతిపోయింది. ప్రతి పాటని ఇదే నా చివరి అవకాశం అన్నట్లుగా ఎంతో ప్రేమతో, ఎంతో భక్తితో పాడతాడు. అంత గొప్ప గొంతుని పరిచయం చేసిన శ్రీనివాస్ గారికి మనస్ఫూర్తిగా థాంక్స్. ఇంత మధురమైన గొంతు చాలా అరుదుగా వింటాం. హిందీ గాయకుడు అయినప్పటికీ తెలుగు ఉచ్చారణ ఎంతో అద్భుతంగా పలికాడు. ఈ సినిమాతో పాటు, ఈ సినిమాలో పాటలు చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయని నమ్ముతున్నాను. శ్రీనివాస్ గారితో పనిచేయడం కోసం ఎప్పుడూ ఎదురుచూస్తుంటాను" అన్నారు.

నటీనటులు - నాగ శౌర్య, మాళవిక నాయర్, శ్రీనివాస్ అవసరాల, మేఘ చౌదరి, అశోక్ కుమార్, అభిషేక్ మహర్షి, శ్రీ విద్య, వారణాసి సౌమ్య చలంచర్ల, హరిణి రావు, అర్జున్ ప్రసాద్




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950